



పిట్లం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి (ఫైల్)

కామారెడ్డి గాంధీ గంజ్‌లో హత్యకు గురైన వ్యక్తి



నెత్తుటి మరక

కాలచక్రం 2024

- జిల్లాలో ఈ ఏడాది పెరిగిన నేరాలు
- ఈ ఏడాది 6006 ఎఫ్ఐఆర్‌ల నమోదు
- పెరిగిన హత్యలు.. రోడ్డు ప్రమాదాలు
- ప్రధానంగా 37 వివిధ కారణాలతో హత్యలు
- రోడ్డు ప్రమాదాల్లో 258 మంది మృతి
- స్వల్పంగా తగ్గిన దొంగతనాలు.. సైబర్ నేరాలు
- 708 దొంగతనాలు.. 205 సైబర్ కేసుల నమోదు
- సీసీ కెమెరాలతో 100 కేసులు ఛేదించిన పోలీసులు
- సెల్‌ఫోన్‌ల రికవరీలో రాష్ట్రంలోనే జిల్లా ఫస్ట్
- దొంగనోట్లు, అక్రమ లింగ నిర్ధారణ ముఠాల గుట్టురట్టు
- ఏడాది చివరిలో సంచలనం రేపిన ముగ్గురి ఆత్మహత్యల సంఘటన
- ఇప్పటికీ వీడని ఆత్మహత్యల మిస్టరీ

కామారెడ్డి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు 2024 సంవత్సరం నెత్తుటి మరకను మిగిల్చింది. గతంతో పోలిస్తే ఈ ఏడాదిలో హత్యలు, రోడ్డు ప్రమాదాలతో నెత్తురోడాయి. కుటుంబ తగదాలు, వివాహేతర సంబంధాలు, ఆస్తి తగదాలు, పాత కక్షల నేపథ్యంలో 37 మంది హత్యకు గురి కాగా.. జిల్లా రోడ్లు రక్తపు మడుగుల్లో తడిసిపోయాయి. ఈ సంవత్సరం సైతం జిల్లాలోని జాతీయ రహదారులతో పాటు రాష్ట్ర, జిల్లా గ్రామీణ రోడ్లు సైతం రక్తమోడాయి. రోడ్డు ప్రమాదాల్లో 258 మంది మృతి చెందగా మరో 255 మంది క్షతగాత్రులయ్యారు. ఇలా హత్యలు రోడ్డు ప్రమాదాలే కాకుండా దొంగతనాలు, మహిళలపై వేధింపులు చాలానే పెరిగాయి. అయితే సైబర్ నేరాల పట్ల పోలీసులు ప్రజలను అప్రమత్తం చేయడం, అవగాహన కలిగించడంతో ఆ కేసులు మాత్రం తగ్గుముఖం పట్టాయి. సెల్‌ఫోన్‌ల రికవరీలో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానంలో ఉంది. అయితే దొంగనోట్లను చెలామణి చేస్తున్న ముఠాను పోలీసులు గుట్టురట్టు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ చేస్తున్న ముఠాను అరెస్ట్ చేశారు. ఇలా పలు కేసులను సైతం సాంకేతిక పరిజ్ఞానంతో జిల్లా పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. పార్లమెంట్ ఎన్నికలను సైతం ప్రశాంత వాతావరణం లో నిర్వహించడంలో పోలీసుశాఖ సక్సెస్ సాధించింది.

పెరిగిన హత్యలు.. రోడ్డు ప్రమాదాలు!

గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం జిల్లాలో నేరప్రవృత్తి చాలానే పెరిగింది. పోలీసుశాఖ విడుదల చేసిన సంవత్సర రిపోర్టు ప్రకారం జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, హత్యలు పెరిగినవనే చెప్పుకోవచ్చు. గత ఏడాది 2023లో 28 హత్యలు జరగగా 2024లో 37 హత్యలు జరిగాయి. కుటుంబ తగదాలతో 10 హత్యలు జరుగగా వివాహేతర సంబంధాల కారణంగా 6, ఆస్తి తగదాలతో 4, భూ తగాదాలతో రెండు, పాత కక్షలతో రెండు, ప్రేమ వ్యవహారంతో 1, అకస్మాత్తు సంఘటనలతో మరో హత్య జరిగింది. రోడ్డు ప్రమాదాలు సైతం పెరిగాయి. ఈ యేడు జిల్లా వ్యాప్తంగా 500లకు పైగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోగా ఇందులో 258 మంది మృతి చెందారు. మరో 255 మంది క్షతగాత్రులయ్యారు. జాతీయ రహదారి 44పై 57 రోడ్డు ప్రమాదాలు జరగగా, 161 జాతీయ రహదారిపై 18,765 జాతీయ రహదారిపై 25, రాష్ట్ర రహదారులపై 35, పంచాయతీరాజ్ రోడ్లపై 51, మేజర్ డిస్ట్రిక్ రోడ్లపై 64 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. 2018లో 433, 2019లో 452, 2020లో 501, 2021లో 516, 2022లో 505, 2023లో 496, 2024లో 513 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుశాఖ డ్రంకెన్ డ్రైవ్ చేపడుతూ వచ్చింది. ఇలా డ్రంకెన్ డ్రైవ్‌తో పాటు ఆటో, లారీ డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తూ వచ్చారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి సంబంధిత అధికారులతో పరిశీలించి నివారణ చర్యలు చేపట్టారు. ప్రమాదాలు జరిగే రహదారులపై స్పీడ్‌గన్‌లతో నిఘాను ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు ఆధునిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిబంధనలు అతిక్రమించిన వారికి ఈ చలాన్‌లు వేస్తున్నారు.

స్వల్పంగా తగ్గిన దొంగతనాలు

2024లో దొంగతనాలు స్వల్పంగా తగ్గాయి. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 708 దొంగతనాల కేసులు నమోదు కాగా గత 2023లో 709 కేసులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం ఎక్కువగా రాత్రిపూట జరిగిన దొంగతనాలే ఎక్కువగా ఉన్నాయి. రాత్రి సమయంలో 191 దొంగతనాల కేసులు నమోదయ్యాయి. పగటిపూట 17 కేసులు నమోదు కాగా సాధారణ దొంగతనాలు 500 కేసులు నమోదైనట్లు పోలీసుశాఖ వెల్లడించింది. ఈ సంవత్సరంలో సైబర్ నేరాలు కాస్త తగ్గాయి. జిల్లాలోని అన్ని పోలీసుస్టేషన్‌లలో సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. సైబర్ నేరల కింద గత సంవత్సరం 246 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 205 సైబర్ కేసులు నమోద య్యాయి. ఇందులో ఆన్‌లైన్‌లో బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు కాజేయడం, స్కీంలు, చీటీల పేరిట చీటింగ్ చేసి కోట్ల రూపాయలు ఎగ్గొట్టడం లాంటివి ఈ యేడు జిల్లాలో ఎక్కువగానే కేసులు నమోదయ్యాయి. ఆస్తి సంబంధిత దొంగతనాలను 60 శాతం ఛేదించి నేరస్తులను అరెస్టు చేసి 53 శాతం సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 279 మంది సైబర్ మోసగాళ్ల చేత మోస పోగా ఆ బాధితులకు రూ.33.14 లక్షల సొత్తును రికవరీ చేశారు. మొబైల్ రికవరీలో జిల్లా మొదటి స్థానంలో ఉంది. ఈ సంవత్సరం మొత్తం 1,388 దొంగిలించిన సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని బాధితులకు అందించారు. వీటి విలువ రూ.2కోట్లకు పైగా ఉంటుంది.

మహిళలపై తగ్గని అఘాయిత్యాలు

మహిళల రక్షణకు పోలీసుశాఖ షీ టీమ్ కార్యక్రమాలను చేపడుతున్నా గతంతో పోలిస్తే ఈ ఏడాది జిల్లాలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి. మహిళా సంబంధిత నేరాల్లో గత 2023లో 361 కేసులు నమోదు కాగా 2024లో 517 కేసులు నమోదయ్యాయి. ఇందులో 12 హత్యలు జరగగా రెండు వరకట్న వేధింపులు, 61 రేప్ కేసులు, మూడు గృహహింస వల్ల ఆత్మ హత్యలు, 304 గృహహింస, 103 లైంగిక వేధింపులు, 25 కిడ్నాప్ కేసులు నమోదయ్యాయి. డీఎస్పీ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తున్నారు.షీటీం ద్వారా 712 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ఏడాది చివరలో సంచలనం రేపిన ముగ్గురి ఆత్మహత్యలు

జిల్లా పోలీసుశాఖలో పని చేసిన ఎస్ఐ సాయి కుమార్, మహిళ కానిస్టేబుల్ శృతి, సొసైటీ కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్‌ల ఆత్మహత్యల సంఘటన ఈ ఏడాది చివరలో జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ సంఘటన జరిగి ఆరు రోజులు కావస్తున్నా ఇప్పటికీ మిస్టరి వీడడం లేదు. వీరి ఆత్మహత్యలకు గల కారణాలు సైతం తెలియరాలేదు. ఉమ్మడి జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఈ సంఘటనపైనే తీవ్ర చర్చ సాగుతోంది. ఈ నెల 25న ఈ ముగ్గురు అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువులో శవమై తేలారు. వీరి ఆత్మహత్యలపై సోషల్ మీడియాలోనే కాకుండా అంతటా ఏదేదో చర్చ సాగుతునే ఉంది. వీరి మధ్య వివాహేతర సంబంధం ఉందని.. ముగ్గురి మధ్య ప్రేమ వ్యవహారం నెలకొందని.. వీరి ఆత్మహత్యల వెనుక మరో వ్యక్తి ఉన్నాడని.. ఎస్ఐ వేధింపుల వల్లే శృతి, నిఖిల్ ఆత్మహత్య చేసుకున్నారంటూ కథనాలు, సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతునే ఉంది. అయినప్పటికీ పోలీసులు ఈ కేసుపై ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలో ఈ కేసు మిస్టరి వీడేదెన్నడని చర్చ సాగుతోంది.



ఎస్ఐ సాయికుమార్ మృతదేహం (ఇన్‌సెట్‌లో ఫైల్)



కానిస్టేబుల్ శృతి, నిఖిల్‌ల మృతదేహాలు (ఇన్‌సెట్‌లో ఫైల్)



భిక్కనూర్ జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో నుజ్జునుజ్జైన కారు



కౌలాస్ గ్రామం వద్ద జరిగిన ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి (ఫైల్)

శాంతిభద్రతలతో కూడిన
సమాజాన్ని అందిస్తాం

- సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- గంజాయిని పూర్తిస్థాయిలో నిర్మూలిస్తాం
- మైనర్‌లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు
- ఎస్పీ సింధూశర్మ



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సింధూశర్మ

కామారెడ్డి టౌన్, డిసెంబరు 30: ప్రజలకు శాంతి భద్రతలతో కూడిన సమాజాన్ని అందిస్తామని ఎస్పీ సింధూశర్మ అన్నారు. సోమవారం కామారెడ్డి ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో 2024 సంవత్సరంలో జరిగిన క్రైం వివరాలను ఎస్పీ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేరాలను నియంత్రిచడంలో మా పోలీసు అధికారులు సిబ్బంది నిర్విరామంగా పని చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో 6006 కేసులు నమోదయ్యాయని ఇందులో 708 ఆస్తి సంబంధిత, 37 హత్యలు, 35 కిడ్నాప్, 513 రోడ్డు ప్రమాదాలు తదితర కేసులు అయినట్లు తెలిపారు. గత సంవత్సరం 28 హత్యలు చోటు చేసుకోగా ఈ సంవత్సరం 37 హత్యలు జరిగినట్లు తెలిపారు. 37 హత్యలలో 16 హత్యలు కుటుంబ సభ్యుల మధ్య ఆస్తి, చిన్నచిన్న తగదాలతో, 6 వివాహేతర సంబంధాలు, ప్రేమ వ్యవహారం 1, పాత కక్షలు 1లు జరిగినవేనని తెలిపారు. గత సంవత్సరం 709 దొంగతనాలు జరిగితే ఈ సంవత్సరం 708 జరిగినట్లు తెలిపారు. మహిళ సంబంధిత నేరాలు గత సంవత్సరం 361 జరిగితే ఈ సంవత్సరం 517కు పెరిగ్గాయని తెలిపారు. షీటీంల ద్వారా ఈవ్‌టీజింగ్ 72 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాద మరణాల కేసులు పెరిగిందని తెలిపారు. 513 రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోగా ఇందులో 258 మంది మృతి చెందారని తెలిపారు. నేరాల అదుపులో సీసీ కెమెరాల పాత్ర చాలా ఉందని అన్నారు. 500 కేసులు సీసీ కెమెరాల ఆధారంగా ఛేదించామని తెలిపారు. ఇలా అత్యాధునిక టెక్నా లజీ ఉపయోగించుకుని నేరాలను నియంత్రించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు చాలా తగ్గాయని అన్నారు. జిల్లాలో ఏడాది కాలంలో 205 సైబర్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఇందులో ఎక్కువగా ఆన్‌లైన్ మోసాలే ఉన్నాయని అన్నారు. సీఈఐఆర్ ద్వారా దొంగిలించబడిన/పోగొట్టుకున్న 1388 మొబైల్ ఫోన్‌లను అందించామని తెలిపారు. ఆపరేషన్ స్మైల్ ద్వారా 84 మందిని గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించి తిరిగి వారిని బడిలో చేర్పించినట్లు తెలిపారు. లింగ నిర్ధారణ, దొంగనోట్ల ముఠాను అరెస్ట్ చేశామని తెలిపారు. అదేవిధం గా కామారెడ్డి పట్టణంలో మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించను న్నామని మైనర్‌లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా గంజాయిని పూర్తిస్థాయిలో నిర్మూలి స్తామని గంజాయికి అలవాటు పడుతున్న యువత దాని స్మగ్లింగ్‌కు వెను కాడడం లేదని తల్లి దండ్రులు తమ బిడ్డలను ఒక కంట కనిపెడుతూ ఉం డాలని, గంజాయి సరఫరా చేసిన, వాడుతున్న వారి వివరాలను స్థానిక పోలీసులకు సమాచారం ఇస్తే తగిన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీ భూములను కాపాడాలని గ్రామస్థుల ధర్నా

- వ్యాపార వాణిజ్య సంస్థల బంద్



లింగంపేటలో రాస్తారోకో నిర్వహిస్తున్న గ్రామస్థులు

లింగంపేట, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): లింగంపేట గ్రామ పంచాయతీకి చెందిన రూ. కోటి విలువ చేసే లేఅవుట్ భూములను కొందరు గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని పంచాయతీ భూములను అధికారులు కాపాడాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని వ్యాపార వాణిజ్య సంస్థలను స్వచ్ఛంధంగా బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎల్లారెడ్డి-కామారెడ్డి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కబ్జాకు పాల్పడిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మత్తడి పోచమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పోతగోని శంకర్‌గౌడ్ మాట్లాడుతూ.. లింగంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 1074లోని 2 ఎకరాల 24 గుంటల భూమిని 1989లో రంగరి కృష్ణాబాయి భర్త పాండురంగం తన భూమిని జీపీ లేఅవుట్ చేసినందుకు గాను 600 గజాల భూమిని పంచాయతీకి (లేఅవుట్ నెంబర్ 167/1989) ద్వారా అందజేశారని ఆయన అన్నారు. అట్టి భూమని పంచాయతీ పాలకులు 2001లో డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులకు కేటాయించారు. లేఅవుట్ చేసిన భూమని జీపీ పేరిట రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో కబ్జాదారుల కన్ను పడింది. దీంతో కబ్జాదారులు కొందరు భూయజమానితో కుమ్మక్కై దొంగచాటుగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అయన ఆరోపించారు. ఇట్టి భూమిపై 2001లో అప్పటి జిల్లా పంచాయతీ అధికారి రామకృష్ణ స్టేటస్‌కో ఉత్తర్వులు జారీ చేశారని, స్టేటస్ కో ఉత్తర్వులు ఉన్నప్పటికీ కబ్జాకు పాల్పడ్డారని, కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. రాస్తారోకో అనంతరం అక్కడి నుంచి తహసీల్దార్ నరేందర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తరువాత ఎంపీడీవో నరేష్‌కు ఫిర్యాదును అందజేశారు. జిల్లా అధికారులు స్పందించి రూ. కోటి విలువ చేసే పంచాయతీ భూములను కాపాడాలని వారు కోరుతున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్, ఆకుల సంగయ్య, గోపిగౌడ్, అశోక్, మారుతి, కౌడ రవి, అబ్దుల్ వాహబ్, ప్రసాద్‌గౌడ్, నగేష్, పెద్ది శివ్వయ్య, మంగలి రాములు, భైరయ్య, కొత్త సంతోష్, కౌడ నారాయణ, కొత్త లక్ష్మీనారాయణ, లింగంపేటలోని ఆయా కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగవంతం చేయాలి

కామారెడ్డి టౌన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగవంతం చేయాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే వేగవంతంతో పాటు నాణ్యత కలిగి ఉండాలని అన్నారు. గ్రామ పంచాయతీ వారిగా పనితీరును మెరుగుపరిచి త్వరగా సర్వే పూర్తి చేయాలని తెలిపారు. మండల ప్రత్యేకాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలనలు చేయాలని తక్కువ పనితీరు కనబరిచిన ప్రాంతాల్లో ఫోకస్ చేయాలని తెలిపారు. కామారెడ్డి, బిచ్కుంద, నాగిరెడ్డిపేట్, నస్రూల్లాబాద్, పిట్లం, జుక్కల్, రామారెడ్డి, భిక్కనూరు మండలాల్లో తక్కువ శాతం ఇళ్ల సర్వే జరిగిందని, ఆయా మండలాల్లో వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, రజిత, డీఏవో తిరుమలప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



డీసీఎం వ్యానులో గోవులను తరలిస్తున్న దృశ్యం (ఇన్‌సెట్‌లో డీసీఎం వ్యాన్)

సినిమా స్టైల్‌లో గోవుల అక్రమ రవాణా

- భిక్కనూరు టోల్‌గేట్ వద్ద సిబ్బంది, యువకులు ప్రశ్నించడంతో బారీకేడ్లు ఢీకొని పరారీ
- మెదక్ జిల్లా నార్సింగి సమీపంలో డీసీఎం వదిలి పరారైన డ్రైవర్, క్లీనర్, వర్కర్లు

భిక్కనూరు, డిసెంబరు 30: సినిమాలో చూపించే విధంగానే డీసీఎం వ్యాను ఎవరైనా చూస్తే ఉనుక బస్తాల లోడ్‌తో వెళ్తున్నట్లు పైన, చుట్టూ భాగంలో ఉనుక బస్తాలను పేర్చి సెటప్ చేసి లోపల మాత్రం ఎవరికి కనిపించకుండా దాదాపు 30 వరకు గోవులను అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన సంఘటన భిక్కనూరు మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. భిక్కనూరు పోలీసులు, స్థానిక యువకులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర నుంచి హైదరాబాద్ వైపు డీసీఎం వ్యానులో అక్రమంగా దాదాపు 30 గోవులతో వెళ్తుండగా భిక్కనూరు టోల్‌ప్లాజా వద్ద టోల్ కడుతుండగా టోల్ సిబ్బందికి, అక్కడే ఉన్న స్థానిక యువకులకు అనుమానం రాగా ఆ డీసీఎం వ్యాను డ్రైవర్‌ను లోపల ఏమున్నాయని ప్రశ్నించగా టోల్‌గేట్ బారీకేడ్లను ఢీకొట్టి అతివేగంగా వెళ్లిపోయాడు. వెంటనే టోల్ సిబ్బంది భిక్కనూరు పోలీసులకు సమాచారం అందివ్వగా, అక్కడే ఉన్న యువకులు భిక్కనూరు, బస్వాపూర్ యువకులను అలర్ట్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న భిక్కనూరు పోలీసులు, స్థానిక యువకులు ఆ వాహనాన్ని వెంబడించగా మెదక్ జిల్లా నార్సింగి సమీపంలో వాహనాన్ని పక్కన నిలిపి డ్రైవర్, క్లీనర్‌తో సహా, అందులో ఉన్న వర్కర్లు పరారయ్యారు. ఈ మేరకు లోపల గోవులను పరిశీలించి వ్యానును భిక్కనూరు పోలీసుస్టేషన్‌కు తరలించి అక్కడి నుంచి జంగంపల్లి గోశాలకు గోవులను తరలించారు. ఈ సందర్భంగా భిక్కనూరు ఏఎస్సై జగదీష్ మాట్లాడుతూ గోవుల అక్రమ రవాణాతో పాటుగా టోల్‌గేట్‌ను ధ్వంసం చేయడంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న భిక్కనూరు భజరంగ్, విశ్వహిందూ పరిషత్ యువకులు పెద్దఎత్తున టోల్‌గేట్, పోలీసు స్టేషన్‌కు తరలివచ్చి నినాదాలు చేశారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: సబ్ కలెక్టర్



కారేగాంలో విద్యార్థులతో మాట్లాడుతున్న బోధన్ సబ్ కలెక్టర్

కోటగిరి,డిసెంబరు30(ఆంధ్రజ్యోతి): చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. పొతంగల్ మండలంలోని కారేగాం జిల్లా పరిషత్ పాఠశాలను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో పాఠ్య పుస్తకాలను చదివించి అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు. సిలబస్ ఏ మేరకు పూర్తయిందని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు కొలంబస్ తదితరులున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన



సర్వేను పరిశీలిస్తున్న ఎంపీవో

వేల్పూర్, డిసెంబరు30(ఆంధ్రజ్యోతి): మండల గ్రామాల్లో ఇందిరమ్మ ఇళకల సర్వేకార్యక్రమం కొనసాగుతుంది. అందు లో భాగంగా సోమవారం జాన్కం పేట్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిర మ్మ ఇళ్ల సర్వేను ఎంపీవో సాయిలు పరిశీలించారు.ప్రజాపాలనలో కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్న వారికి మాత్ర మే సర్వే నిర్వహించడం జరుగుతుం ద ని ఎంపీవో అన్నారు.ఈసర్వేలో ఎలాంటి పొర పాట్లు జరుగకుండా జా గ్రత్త పడా లని సూ చించారు. వివరాలు నమోదు చేసి కుటుంబ యాజమాని ఫొటో, అప్ లోడ్ చేయాలని అధికారులకు సూచించారు.ఈకార్యక్రమంలో స్థానిక కారో బార్ లింబాద్రి, ఫీల్డ్అసిస్టెంట్ సౌడ మరియాతో పాటు సర్వే అధికారులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలోని 9,30వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. సరైన సమాచారం సేకరించి సర్వేను పూర్తి చేయాలని సర్వే అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు 93శాతం సర్వే పూర్తయినట్టు ఆయన తెలిపారు. ఆయన వెంట సానిటరి ఇన్‌స్పెక్టర్ గజానంద్, మున్సిపల్ అధికారులు పింజ అశోక్, అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలం



వాహనాలకు వేలం నిర్వహిస్తున్న ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు30(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలోని ఎక్సైజ్ కార్యాలయం వద్ద సోమవారం నాలుగు వాహనాలకు వేలం నిర్వహించినట్టు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ స్టీవెన్‌సన్ తెలిపారు. మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ద్వారా అప్‌సెట్ ధర నిర్ణయంచడంతో నాలుగు వాహనాల్లో రెండు వా హనాలు వేలంలో కొనుగోలు చేసినట్టు దీంతో రూ.37వేల 466లు ఎక్సైజ్‌కు ఆదాయం అయినట్టు సీఐ తెలిపారు.

మద్యం మత్తులో తండ్రిని హత్య చేసిన తనయుడు



విచారణ జరుపుతున్న రుద్రూరు సీఐ

కోటగిరి,డిసెంబరు30(ఆంధ్రజ్యోతి):మండలంలోని అంబం(ఆర్) గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. మద్యం మత్తులో తనయుడు తండ్రిని హత్య చేశాడు. వివరాల్లోకి వెళితే రుద్రూరు సీఐ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన హైమద్(55)అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. హైమద్ ఆదివారం రాత్రి అతని చిన్న కొడుకు మహబూబ్‌తో గొడవ పడ్డాడు. రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో హైమద్‌ను తనయుడు మద్యం మత్తులో దిండుతో ఊపిరి ఆడకుండా చేసి తండ్రిని హత్య చేశాడు. ఈ విషయమై మృతుడి పెద్ద కొడుకు జమీల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. జమీల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

● న్యూ ఇయర్‌పై కమ్మర్‌పల్లి పోలీసుల ఆంక్షలు

కమ్మర్‌పల్లి, డిసెంబరు 30: (ఆంధ్రజ్యోతి): పాత సంవత్సరానికి వీడ్కోలు నూతన సంవత్సరానికి స్వాగతం చెబుతు డిసెంబర్ 3 న సెలబ్రేషన్ ల పేర నిబందనలు ఉల్లఘిస్తే కఠిన చర్యలు తప్పవని కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్ రెడ్డి అన్నారు. మండలంలో మంగళవారం 31వ తేదీ సందర్భంగా సెలబ్రెషన్ చేసుకోవడానికి ఎవరికి ఏలాంటి అనుమతులు లేవని నిబంధనలు ఉల్లంగించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో 31తేదీన సెలబ్రేషన్‌కు ఏలాంటి అనుమతులు లేవని, వీదుల్లో రోడ్లపై కేక్ కట్‌చేస్తే, టపాకాయలు పేలుస్తు కేరింతలు పెట్టినా, సౌండ్ సిస్టం పెట్టిన, ఇతరులుకు ఇబ్బం దులు కలిగించినా అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. డీజే సౌండ్‌సిస్టంట్ వినియోగిస్తే డీజేలను సీజ్ చేసి యాజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చట్టపర చర్యలు తీసుకుంటామన్నారు. మండలవ్యాప్తంగా గ్రామాల్లోను ప్రత్యేక బృందా లు తనిఖీలు నిరంవహిస్తాయని, డ్రంక్అండ్ డ్రైవ్ పరీక్షలు చేపడతాయని సూచించారు.ర్యాష్ డ్రైవింగ్ చేస్తే వాహనాలు సీజ్ చేస్తామన్నారు. మైనర్ డ్రై వింగ్, ట్రిబుల్ రైడింగ్‌లపై కేసులు తప్పవన్నారు. ఈ విషయంలో మండల ప్ర జలు పోలీసులకు సహకరించి 31 సెలబ్రెషన్ ప్రశాంతంగా జరుపుకోవాల న్నా రు. నిబందనలు ఉల్లఘిస్తే నాన్ బెయిలెబుల్ కేసులు నమోదు చేస్తామ న్నారు.

న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

నవీపేట,డిసెంబరు30(ఆంధ్రజ్యోతి): నూతనసంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని నవీపేట ఎస్‌ఐ నవీన్‌కుమార్ సూచించారు. సోమవారం ఆయన నవీపేట పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతూ.. ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొత్తసంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకుపాల్పడితే చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

కోటగిరి: నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని రుద్రూరు ఎస్‌ఐ సాయన్న సూచించారు. రుద్రూరు పోలీస్ స్టేషన్‌లో సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు.

ఆరుబయట మద్యం తాగిన వ్యక్తికి జైలు

నవీపేట, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): నవీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరు బయట మద్యం తాగుతూ దొరికిన దర్యాపూర్ గ్రామానికి చెందిన షేక్.ఇలియాజ్ అనే వ్యక్తిని సోమవారం కోర్టులో హజరుపర్చగా న్యాయమూర్తి నూర్జహాన్ బేగం ఒకరోజు జైలుశిక్ష విధించడం జరిగిందని ఎస్‌ఐ వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరు బయట, ఖాళీ ప్రదేశాలలో ఎక్కడ పడితే అక్కడ మద్యం తాగడం చట్టరీత్యా నేరమని కావున ప్రజలు ఆరు బయట మద్యం సేవించవద్దన్నారు.

న్యూ ఇయర్ వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

● బోధన్ ఏసీపీ శ్రీనివాస్



మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్

బోధన్‌రూరల్,డిసెంబరు30(ఆంధ్రజ్యోతి): బోధన్ డివిజన్‌లోని యువత, ప్రజలు న్యూ ఇయర్ వేడుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సాహంగా నిర్వహించుకోవాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. సోమవారం బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు బుధవారం రాత్రి 7గంటల నుంచి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం ఉంటుందన్నారు. పట్టణంతో పాటు డివిజన్‌లోని ప్రధాన రహదారులపై డ్రంక్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హజరుపర్చడం జరుగుతుందన్నారు. రాత్రిపూట ట్రిబుల్ రైడింగ్ చేసినా, ర్యాష్‌గా బండి నడిపినా, కేకలు పెడుతూ బైక్‌లపై వెళ్లిన అటువంటి వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాయని కావున యువత డిసెంబర్ 31 వేడుకలు ప్రశాంతంగా వాతావరణంలో జరుపుకోవాలన్నారు.ప్రమాదాలకు దూరంగా ఉంటూ పోలీసువారి సూచనలు పాటించాలన్నారు. ఆర్కెస్ట్రా, డీజేలు, మైక్‌లు ఉపయోగించడం, బాణాసంచా నిషేధం నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలుతప్పవన్నారు. వేడుకలలో అపశృతులు జరగకుండా వాహన తనిఖీలు, పెట్రోలింగ్, పికెట్స్, గస్తీ టీమ్ వంటి ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. యువత కొత్త సంవత్సరానికి ఉత్సాహంగా స్వాగతం చెప్పాలే కాని ప్రమాదాల భారిన పడకుండా చూసుకోవడం కూడా ముఖ్యమన్నారు.పోలీసుల నియమ, నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. ఈసమావేశంలోపట్టణ సీఐవెంకట నారాయణ,ఎసైలు తదితరులున్నారు.

'ఉద్యోగంలో చేసిన సేవలను ప్రజలు మరిచిపోరు'



అంగన్‌వాడి టీచర్, ఆయాలను సన్మానిస్తున్న ఐసీడీఎస్ సీడీపీవో స్వర్ణలత

వేల్పూర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఉద్యోగి తమ విధులు నిర్వ హిస్తున్న కాలంలో ప్రజలకు అందించిన సేవలను ఎప్పటికీ మరిచిపోరని ఐసీడీఎస్ సీడీపీవో స్వర్ణలత అన్నారు. సోమవారం వేల్పూర్ మండల అంక్సాపూర్ గ్రామంలో పచ్చల నడ్కుడ సెక్టర్ పరిధిలోని గ్రామాలలో ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన టీచర్‌లు, ఆయాలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ అంగన్‌వాడి టీచర్‌లు, ఆయాలు, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా పనిచేస్తే వారి గ్రామాల్లో ప్రజల నుంచి గుర్తింపు వస్తుందన్నారు. ప్రతీఒక్కరు సమయపాలన పాటిస్తూ విదులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు ఉషారాణి, నీరజ, గంగహంస, జిల్లా సీఐటీయూ అధ్యక్షురాలు దేవగంగు, సెక్టార్ లీడర్‌లు బి.స్వరూప, వసంత, ఆయా గ్రామాల అంగన్ వాడి టీచర్‌లు, ఆయాలు పాల్గొన్నారు.

కేంద్ర హోంశాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు



బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

బోధన్‌రూరల్,డిసెంబరు30(ఆంధ్రజ్యోతి): కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్‌షాను బర్తరఫ్ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర హోమంశాఖ మంత్రి అమీత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం సభ్యులు తమ అభిప్రాయాలను తెలుపుతున్న సందర్భంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్ షా రాజ్యాంగం పేరుతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును మాటిమాటికి ఉచ్చరించడం సరైంది కాదని దేవుడి పేరు తలచుకోవాలని అప్పుడు స్వర్గానికి వెళ్తారని వ్యాఖ్యనించడం సరికాదన్నారు. దీనికి ప్రధాని నరేంద్ర మోడీ వత్తాసు పలకడం ప్రజల మనోభావాలను కించపర్చడమేనని ఆయన విమర్శించారు. కేంద్ర హోంశాఖ మంత్రి ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అణగరిన వర్గాలకు మేలు చేకూర్చడానికి పాలకులు అందరిని సమాన దృష్టితో చూడాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రచిస్తే రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్ షాను బర్తరఫ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నూర్జహాన్, శంకర్ గౌడ్, ఏశాల గంగాధర్, నన్నేసాబ్, నాయకులు పోశెట్టి, నర్సయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

జక్రాన్‌పల్లి, డిసెంబరు30(ఆంధ్రజ్యోతి): జక్రాన్‌పల్లి మండల కేంద్రానికి చెందిన సుమారు 15మంది లబ్ధిదారులకు సోమవారం యూత్ కాంగ్రెస్ యువజన విభాగం నిజామాబాద్‌రూరల్ ఉపాధ్యక్షుడు వినోద్ పంపిణీ చేశారు. జక్రాన్‌పల్లికి చెందిన మంగలి నడ్పి గంగాధర్‌కు రూ.60వేల చెక్కును, పవన్‌కు రూ.10వేల500, దివ్యకు రూ.11వేలు, భూదేవికి రూ.9వేలు, చిన్నయ్యకు రూ.10వేలు, పోశన్నకు రూ.10వేల500, అనుషకు రూ.12వేలు, మంజులకు రూ.60వేలు, గీతకు రూ.12వేలు, సాయినందన్‌కు రూ.18వేలు, సాయమ్మకు రూ.44వేలు, నిషితకు రూ.48వేలు, చిన్న గంగాధర్‌కు రూ.18వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్, మాజీసర్పంచ్ కాట్‌పల్లి నర్సారెడ్డి, మాజీఎంపీటీసీ రూపాల గంగారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి వసంత్‌రా వు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గన్నలక్ష్మణ్, అక్బర్,శ్రీధర్, పృథ్వీరాజ్, సా యిలు, తిరుపతి, సాజిద్, సుదీర్,పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన బినోల గ్రామస్థులు

నవీపేట,డిసెంబరు30(ఆంధ్రజ్యోతి): నవీపేట మండలం బినోల గ్రామస్థులు సోమవారం ఎమ్మెల్సీ కవితను జిల్లా కేంద్రంలో ఆమె నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ తమ గ్రామంలో గ్రామస్థులంత కలిసి నిర్మిస్తున్న శ్రీ సింధూర వరసిద్ధి వినాయక గుడి పునః నిర్మాణానికి తమవంతు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బినోల సొసైటీ చైర్మన్ మగ్గడి హన్మాండ్లు, నరేష్, బ్రహ్మయ్య, కిట్టు, నరేష్, ప్రభు, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు30(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలో రోగులను నిలువుదోపిడి చేస్తున్న ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి డివిజన్ కార్యదర్శి మాదరి నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం రాజేందర్, శీను,పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇళ్లు దగ్ధం

ముప్కాల్, డిసెంబరు30(ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండల కేంద్రంలోని నడిమిగల్లీలో షాట్‌సర్క్యూట్‌తో సోమవారం నివాస ఇళ్లు దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పల్లికొండ నర్సయ్య పొలం వేసేందుకు వెళ్ళగా ఇంట్లో మంటలు చెలరేగగా స్థానికులు సమాచారం అందించగా ఫైర్ సిబ్బంది వచ్చేలోపు ఇంట్లోని వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఇటీవలే ధాన్యం అమ్మగా వచ్చిన డబ్బు సూట్‌కేసులో పెట్టి ఉంచడం పూర్తిగా దగ్ధమైందా. సుమారు రూ.4లక్షల వరకు ఆస్తినష్టం జరిగిందని ఫైర్‌సిబ్బంది అంచనా వేశారు. ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితులు కోరారు.

బాల్కొండలో ఘనంగా అయ్యప్ప ఆరట్టు

ముప్కాల్, డిసెంబరు30(ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండల కేంద్రంలో సోమ వారం అయ్యప్ప ఆరట్టు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలం కరించిన అయ్యప్పస్వామిని ఆలయం నుంచి ప్రధానవీదులగుండా అయ్యప్ప నామస్మ రణాలతో ఊరేగింపు నిర్వహించారు. ఒకరినోకరు రంగులు చల్లుకొని అయ్యప్ప పాటలకు లయబద్ధంగా నృత్యాలు చేస్తూ ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గణేష్ జోషి, లింగాగౌడ్, నరేందర్, నవీన్, గాండ్ల రాజేష్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

కామారెడ్డిటౌన్,డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి 6 వ తరగతిలో కొత్త అడ్మిషన్లు, 7 వ తరగతి నుండి 10 వ తరగతుల్లో మిగిలిన ఖాళీల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డీఈవో రాజు తెలిపారు.వచ్చెనెల 6 నుంచి ఫిబ్రవరి 28 వరకు తెలంగాణఎంఎస్.సీజీజీ.జీవోవి.ఇన్ అనే వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఓసీ విద్యార్థులు రూ.200,బీసీ, ఎస్సీ,ఎస్టీ, పీహెచ్‌సీ, ఈడబ్ల్యుఎస్ విద్యార్థులు రూ.125తో దరఖాస్తు రుసుము చెల్లించాలని తెలిపారు. ప్రవేశపరీక్ష ఏప్రిల్ 13,2025 ఉంటుందని తెలిపారు. 6 వ తరగతి పరీక్ష ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7 వ తరగతి నుండి 10వ తరగతి పరీక్షల మధ్యాహ్నం 2గంటల నుంచి 4గంటలవరకు ఉంటుందని తెలిపారు.

తప్పిన పెనుప్రమాదం

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ మహిళ ప్రాంగణం 44వ జాతీయరహదారిపై పెను ప్రమాదం తప్పి పలువురికి గాయాలయ్యాయి. నిర్మల్ నుంచి ఆర్మూర్ వైపు వస్తున్న ఆటో డివైడర్‌ను ఢీకొని బోల్తా పడగా వెనుక వస్తున్న లారీ బ్రేక్ వేయడంతో దాని వెనుక ఉన్న టాటా ఏసీ, రెండు కార్లు, ఒక వ్యాన్ ఒకదాని కొకటి ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురికి స్వల్ప గాయాలు కాగా వెనుక వైపు ఉన్న వాహనాల ముందు భాగాలు ధ్వంసమయ్యాయి. దీంతో భారీగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ట్రాఫిక్‌ను క్లీయర్ చేసి గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించారు.

మోర్తాడ్‌లో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



మోర్తాడ్ పీఏసీఎస్‌లో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్, డైరెక్టర్

మోర్తాడ్, డిసెంబరు30(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వ్యవసాయ సహ కార సంఘంలో సోమవారం నూతన క్యాలెండర్‌లను చైర్మన్ బద్దం అశోక్‌రెడ్డి ఆవి ష్కరించారు. సొసైటీ ఆధ్వర్యంలో 2025 సంవత్సరం క్యాలెండర్‌లను ప్రింట్ చేయిం చారు. వీటిని సంఘ భవ నంలో క్యాలెండర్‌లను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో సంఘ సభ్యులు బూత్‌పురం మ హిపాల్, ఎలాల భూమా రెడ్డి, ముత్యాల లక్ష్మణ్, శక్కురి భూమేశ్వర్, భవిత, బాలమల్లేష్, సంఘ కార్యదర్శి కాశీరాం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మామిడిపల్లిలో పాఠశాల సందర్శన

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు30(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలోని మైనారిటీ వెల్ఫేర్ పాఠశాలను సోమవారం మున్సిపల్ కమిషనర్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించి వంట గది, స్టోర్‌రూం, టాయిలెట్, బాత్‌రూంలను పరిశీలించారు. అనంతరం ఇటీవల కొత్త డైట్ మెను గురించి విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సానిటరి ఇన్స్‌పెక్టార్ గజానంద్, తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

ముప్కాల్, డిసెంబరు30(ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండలంలోని ఇనాయత్‌నగర్‌లో తాళం వేసి ఇంట్లో ఆదివారం దొంగలు చోరీకి పాల్పడ్డారు. పొగరు చిన్న మల్లేష్ భార్య సవిత ఇంటికి తాళం వేసి బంధువుల గ్రామానికి వెళ్ళింది. ఇంట్లో ఎవరు లేని గుర్తుతెలియని దొంగలు ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోని బీరువ పగులగొట్టి రెండు తులాల బంగారం, రూ.10వేల నగదును దొంగలించారు. వంట గదిలో వస్తువులు చిందరపడి పరారయ్యారు. బాధితురాలు సరిత పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుమేరకు సంఘటన స్థలాన్ని పోలీసులు వివరాలు సేకరించారు.

లీపు సంవత్సర ప్రాముఖ్యతపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,డిసెంబరు30(ఆంధ్రజ్యోతి): నాలుగు సంవత్సరాలకు ఒకసారి వచ్చే లీపు సంవత్సర ప్రాముఖ్యత గురించి సోమవారం బోధన్‌లోని విజయసాయి ఉన్నత పాఠశాలలో రిటైర్డ్ హెచ్‌ఎం విజయానంద రావు, ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ నాలుగు సంవత్సరాలకొకసారి లీపు సంవత్సరం వస్తుందని, లీపు సంవత్సరంలో 366 రోజులు ఉంటాయని భూపరిభ్రమణం, రుతువులు, పండుగులు, సౌర సంవత్సరం సంస్కరణ, చరిత్ర భూగోళం,ఖగోళ శాస్త్రం, భౌతిక శాస్త్రం, గణిత శాస్త్రం లాంటి అంశాలను లీపు సంవత్సరం ఏ విధంగా ప్రతిబింబింపజేస్తుందో విద్యార్థులకు ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఇందులో ఐఆర్ చక్రవర్తితో పాటు టీచర్లు పాల్గొన్నారు.

బీమాతో రైతు కుటుంబాలకు భరోసా

డొంకేశ్వర్, డిసెంబరు30(ఆంధ్రజ్యోతి): జేసీఏ ఇన్సూరెన్స్ కంపెనీ కల్పిస్తున్న బీమాతో సొసైటీ రైతుల కుటుంబాలకు భరోసానిస్తుందని సొసైటీ చైర్మన్ బార్ల భారత్ రాజ్‌రెడ్డి అన్నారు. చెక్కు అందజేసిన వారిలో సొసైటీ వైస్‌చైర్మన్ మోర్తాడ్ ముత్యం, సొసైటీ కార్యదర్శి కృష్ణ, డైరెక్టర్‌లు, సొసైటీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

కోటగిరి,డిసెంబరు30(ఆంధ్రజ్యోతి): కోటగిరి జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. . ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, ఎంఈవో శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్‌లో దొంగల హల్ చల్

● తాళం వేసిన ఐదు ఇళ్లల్లో చోరీ
● ఒకే ఇంటిలో రూ.60వేల నగదు, 3తులాల బంగారం అపహరణ




నందిపేటలో మాట్లాడుతున్న ఎస్‌ఐ చిరంజీవి, చిందర వందరగా ఉన్న బీరువా

నందిపేట, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రాంనగర్‌లో ఆదివారం అర్ధరాత్రి దొంగలు హల్ చల్ చేశారు. తాళం వేసి ఉన్న ఐదు ఇళ్లలో చోరీకి యత్నించారు. ఒకే ఇంట్లో రూ.60వేల నగదు, సుమారు 3 తులాల బంగారం గుర్తు తెలియని దొంగలు అపహరించుకెళ్లారు. దొంగలు హల్‌చల్ చేసిన వీడియోలు సీసీ పుటేజీలో రికార్డు అయినాయి. అవి నందిపేట సోషల్ మీడియా గ్రూపుల్లో వైరల్ అవుతున్నాయి. సంఘటనకు సంబంధించి బాధిత కుటుంబాలు, కాలనీ వాసులు, పోలీసులు తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నా యి. నందిపేట మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు హల్ చల్ చేశారు. తాళం వేసి ఉన్న ఇసుక కొండయ్య (మహేష్), మేక వెంకటేష్, పేదూరి భూమేశ్వర్, వీఆర్ఏ రాజేశ్వర్, బైండ్ల నారాయణలకు చెందిన ఐదు ఇళ్లలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఇసుక కొండయ్యకు చెందిన ఇంట్లో ఒక గదిలో వారు నిద్రిస్తుండగా కొడుకు మహేష్‌కు చెందిన గదిలో దొంగలు చోరీ చేశారు. మహేష్ బంధువుల ఇంటికి వెళ్ళగా తాళం పగుల కొట్టి బీరువాలో ఉన్న కమ్మలు, రింగులు, పుస్తెల తాడు ఎత్తుకెళ్ళారు. మిగతా నలుగురు ఇళ్లలో తాళాలు పగులకొట్టి చోరి చేయగా ఏమీ లేకపోవడంతో బీరు వాలో ఉన్న బట్టలు, వస్తువులను చిందర వందర చేశారు. పలు ఇళ్లలో చోరీకి వెళ్లే టప్పుడు ఇతరుల ఇళ్లలో ఉన్న సీసీ కెమరాల్లో వారు దృశ్యాలు రికార్డు అయి నాయి. సీసీ పుటేజీ వీడియోలు నందిపేట సోషల్ మీడియా గ్రూపుల్లో వైరల్ అవుతున్నాయి. విషయం తెలిసిన పోలీసులు రాంగనర్ కాలనీని సందర్శిం చారు. ఐదు ఇళ్లలో జరిగిన దొంతనం వివరాలను నమోదు చేసుకున్నారు.బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మాలల విస్తృతస్థాయి సమావేశం



భీమ్‌గల్‌లో మాట్లాడుతున్న ఎస్సీవర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కోచైర్మన్

భీమ్‌గల్, డిసెంబరు30(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంల మాల సంక్షేమ భవనంలో మాల సామాజికవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీవర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కోచైర్మన్ అంగిరి ప్రదీప్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల అస్తిత్వం ఆత్మగౌరవం ఐక్యత అభివృద్ధి కోసం మాల సమాజమంతా ఏకం కావాలని, జనవరి 2న జిల్లాకు రానున్న ఎస్సీవర్గీకరణ అధ్యాయనం కోసం ఏర్పాటైన ఏకసభ్య కమిషన్ షమీమ్అక్తర్ కమిటీకి జిల్లాలోని అన్ని గ్రామాల మాల ప్రజలు వచ్చి రాజ్యాంగ వ్యతిరేకమైన ఎస్సీవర్గీకరణకు వ్యతిరేకంగా వినతులు ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్సీవర్గీకరణ పోరాట సమితి నాయకులు బట్టు అనిల్, బీమా రవీందర్, మేకల శ్రీనివాస్, చిత్తరి ఆనంద్, రామ్,డి.సురేష్ బట్టు సునీల్, మొండి దినేష్, బద్దం రంజిత్, కూన రమేష్, రాహుల్, మురళీ, బద్దం అవినాష్, వివిధ గ్రామాల చెందిన యు వత పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

జక్రాన్‌పల్లి, డిసెంబరు30(ఆంధ్రజ్యోతి): జక్రాన్‌పల్లి మండల కేంద్రానికి చెందిన సుమారు 15మంది లబ్ధిదారులకు సోమవారం యూత్ కాంగ్రెస్ యువ జన విభాగం నిజామాబాద్‌రూరల్ ఉపాధ్యక్షుడు వినోద్ పంపిణీ చేశారు. జక్రాన్‌పల్లికి చెందిన మంగలి నడ్పి గంగాధర్‌కు రూ.60వేల చెక్కును, పవన్‌కు రూ.10వేల500, దివ్యకు రూ.11వేలు, భూదేవికి రూ.9వేలు, చిన్నయ్యకు రూ.10వేలు, పోశన్నకు రూ.10వేల500, అనుషకు రూ.12వేలు, మంజులకు రూ.60వేలు, గీతకు రూ.12వేలు, సాయినందన్‌కు రూ.18వేలు, సాయమ్మకు రూ.44వేలు, నిషితకు రూ.48వేలు, చిన్న గంగాధర్‌కు రూ.18వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించిన నిజామాబాద్‌రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్, మాజీసర్పంచ్ కాట్‌పల్లి నర్సారెడ్డి, మాజీఎంపీటీసీ రూపాల గంగారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి వసంత్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గన్న లక్ష్మణ్, అక్బర్, శ్రీధర్, పృథ్వీరాజ్, సాయిలు, తిరుపతి, సాజిద్, సుదీర్, చింటు, ప్రశాంత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండలో ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

ముప్కాల్, డిసెంబరు30(ఆంధ్రజ్యోతి):బాల్కొండ మండల కేంద్రంలో సుంకరి పోశెట్టి(40) అనే వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్సై శంకర్ తెలిపారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలం వెల్మల్‌కు చెందిన పోశెట్ట భార్య చనిపోగా మరో మహిళ నక్క పోసానితో సహజీవనం చేస్తూ ఉన్నాడు.బాల్కొండలోని పోచమ్మగల్లీలో నివాసముంటున్నాడు.ఈక్రమంలో 29న పోశెట్టితగొడవపడిన పోసాని అలిగి ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో మనస్థాపం చెందిన పోశెట్టి దులానికిఉరేసు కొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి కూతురు ఎర్రోల్ల సంధ్య ఇచ్చిన ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎఎస్సై శంకర్ పేర్కొన్నారు.

బోధన్‌కు మంచిపేరు తేవాలి



సినిమా షూటింగ్ సభ్యులను కలిసిన న్యాయవాదులు

బో ధ న్ రూ ర ల్, డి సెం బ రు30(ఆంధ్రజ్యోతి): భవిష్యత్‌లో సినిమా రంగంలో బోధన్ ప్రాంతానికి మంచిపేరు తీసుకురావాలని బోధన్ న్యాయవాదులు అన్నారు. సోమవారం బోధన్ పట్టణ శివారులోని కమ్మ సంఘం ప్రాంగణంలో బుల్లెట్ రెడ్డి సినిమా చిత్రీకరణ జరుగుతున్న సందర్భంగా సిని హీరో ఆదినారాయణను మర్యాద పూర్వకంగా కలిశారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమ్మయ్య సీనియర్ న్యాయవాదులు హన్మంత్ రావు సినిమా షూటింగ్ బృందాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శంకర్, బానోత్ రమేష్, ధర్మయ్య,పాల్గొన్నారు.

పడకల్‌లో రైతు పొలంబాట

జక్రాన్‌పల్లి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని పడకల్ గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రైతు పొలంబాట కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా పడకల్ ట్రాన్స్‌కో ఏడీఈ ఆర్.బలేష్‌కుమార్, పడకల్ ట్రాన్స్‌కో ఏఈ వి.బాస్కర్ రైతులతో మాట్లాడుతూ పొలాల మధ్య ఉన్న చిన్నమోటర్‌లు, స్టాటర్‌లు, పీవీసీ పైపులు ఐఎస్‌ఐ నాణ్యతతో ఉండేలా చూసుకోవాలని, ప్రతీ విద్యుత్ వస్తువు తప్పని సరిగా ఎర్తింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

కోటగిరి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రుద్రూరు మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమావతి అమావాస్యను పురస్కరించుకుని సోమవారం రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు, చిన్నారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ ఫిస్ట్‌బాల్ తెలంగాణ రాష్ట్ర జట్టు ఇదే..

జాతీయ ఫిస్ట్‌బాల్ పోటీల్లో తెలంగాణ జట్టుకు బంగారు పతకాలు

జక్రాన్‌పల్లి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): తమిళనాడు రాష్ట్రంలో దిండిగల్ గ్రామంలో ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు జరిగిన సబ్‌జూనియర్, సీనియర్ జాతీయ ఫిస్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు బంగారు పతకాలతో విజయం సాధించాయని, జక్రాన్‌ప్లి మండలం పడకల్ జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్ సోమవారం తెలిపారు. సబ్ జూనియర్ బాలబాలికల విభాగంలో బంగారు పతకం సాధించారన్నారు. బాలురు ఫైనల్‌లో పాండిచ్చేరిపై విజయం సాధించగా బాలికలు తెలంగాణ జట్టు పంజాబ్ జట్టుపై గెలు పొందారన్నారు. సీనియర్ విభాగంలో మహిళా జట్టు ఆంధ్రప్రదేశ జట్టుపై గెలుపొంది గోల్డ్‌మెడల్ సాధించారన్నారు. బాలుర జట్టు ఫైనల్ పాండిచ్చేరి జట్టుతో ఓటమి చెందిన సిల్వర్‌మెడల్ సాధించారన్నారు.

విజయాల్లో కీలకపాత్ర పోషించిన పడకల్ పాఠశాల క్రీడాకారులు..

జాతీయ ఫిస్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టులో ఉన్న పడకల్ పాఠశాల క్రీడాకారులు కీలక పాత్ర పోషించి విజయాలు సాధించారని వ్యాయామ ఉపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ పోటీల్లో యాటకార్ల శివరామకృష్ణ, భగవంత్ వర్ధన్, కళ్యాణి, జగదీశ్వరి, సీనియర్ క్రీడాకారులు పల్లవి, తేజ, తెలంగాణ రాష్ట్ర జట్టుకు విజయాలకు దోహదపడ్డారని అన్నారు. ఈ జాతీయ ఫిస్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో విజయాలు సాధిచడం పట్ల రాష్ట్ర ఫిస్ట్‌బాల్ వ్యవస్థాపకుడు జగన్‌మోహన్ గౌడ్, జనరల్ సెక్రెటరీ వెంకట్, పడకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గడ్డం సురేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఫిస్ట్‌బాల్ పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులను వారు అభినందించారు.

వర్సిటీలో పరిపాలన అస్తవ్యస్తం

- తెలంగాణ యూనివర్సిటీలో రాజ్యమేలుతున్న సమస్యలు
- విద్యార్థుల ఆందోళనలను పట్టించుకోని వీసీ, రిజిస్ట్రార్‌లు
- పరిపాలన భవనంలో రెండు నెలలుగా తాగు నీరు లేక ఇబ్బందులు



టీయూ పరిపాలన భవనం



బాలికల హాస్టల్



బాలుర హాస్టల్

డిచ్‌పల్లి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వర్సిటీ ఏర్పాటు జరిగి దశాబ్ద కాలం దాటుతున్నా సమస్యలు మాత్రం రోజురోజుకు మరింత పెరిగిపోతున్నాయి. రెండు మాసాల క్రితం నూతన వీసీగా బాధ్యతలు స్వీకరించిన యాదగిరిరావు పరిస్థితులు మారుతాయని అని అనుకున్న ఆ పరిస్థితులు మరింత జఠిలమవుతున్నాయి. వర్సిటీలో గడిచిన మూడేళ్లుగా నెలకొన్న సమస్యలు పరిష్కారానికి నోచుకోక ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం నోచుకొక విద్యార్థులు ఆందోళన బాట పడుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం సమస్యలు పరిష్కరించాలని ఆందోళనలు విద్యార్థులు చేశారు మెస్‌కు తాళాలు వేసి టిఫిన్లు, భోజనాలు చేయకుండా 4గంటల పాటు నిరసనలు తెలిపారు. విద్యార్థుల ఆందోళన అందుబాటులోకి రాని వైఫై ప్రభుత్వం ఉద్యోగాల నియామకాలపై దృష్టి పెట్టిన నేపథ్యంలో పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతుంది. లైబ్రెరితో పాటు ఇంటర్నెట్‌పై ఆధారపడి చదివే వారు ఉన్న వైఫై ద్వార ఇంటర్నెట్‌లో చదివి వారి సంఖ్య ఎక్కువగానే ఉంది. ఈ నేపథ్యంలో గత 6 నెలలు గా విద్యార్థులకు వైఫై అందడం లేదు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడతున్నారు. గతంలో ఈ అంశం ఆంధ్రజ్యోతి వెలుగులోకి తెచ్చిన అంశం తెలిసిందే. ఈ సందర్భంగా విద్యార్థులు ఆందోళనకు దిగితే 15 రోజుల్లో ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తామని వీసీ హామీ ఇచ్చిన ఇంత వరకు ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేయలేదని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా తయారైంది.

కనిపించని సీసీ కెమెరాలు

వర్సిటీలో భద్రత ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని ప్రధాన కూడళ్లు, కళాశాలల్లో ల్యాబ్ లలో దాదపు 200 పైగా సీసీ కెమెరాలు ఉంటే 150 వరకు సీసీలు పని చేస్తూ ఉండేవి. కానీ ప్రస్తుతం ఒక్క కెమెరాకు అందుబాటులో లేదు. మరమ్మతుల పేరిట తోలగించారని విద్యార్థులు పేర్కొంటున్నారు. సగానికి పైగా పని చేస్తున్న కెమెరాలను కూడా ఎందుకు తోలగించారో అంతుపట్టడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. వర్సిటీలో చేసే అవినీతి అక్రమాలను నిగ్గు తేల్చే సీసీ కెమెరాలను తోలగించడం వల్ల కొందరు అధికారుల ఆగడాలకు అంతేలేకుండా పోతుందని విద్యార్థులు వాపోతున్నారు. పరిపాలన భవనంలో గత రెండు నెలలుగా ఫ్యూరిఫైడ్ వాటర్ అందుబాటులో లేకపోవడంతో కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు, బ్యాంకు సిబ్బంది ప్రతీ రోజు వాటర్ బాటిళ్లు వెంట తీసుకెళ్తన్నారు. వీసీ, రిజిస్ట్రార్ లు కూడా ఫ్యూరిఫైడ్ వాటర్‌పై నోరు మెదపడం లేదని సిబ్బంది పేర్కొంటున్నారు. ఫ్యూరిఫైడ్ వాటర్‌ను మరమ్మతులు చేయించి తాగు నీరు అందించాలని సిబ్బంది కోరుతున్నారు.

సెక్యూరిటీ గార్డుల కొరత

గత కొంత కాలంగా వర్సిటీలో సెక్యూరిటీ గార్డుల కొరత ఉన్న ఉన్నతాధికారులు హాస్టల్ భవనాలతో పాటు కళాశాలల వద్ద మెయిన్ క్యాంపస్ సెక్యూరిటీ లేక కొందరు విద్యార్థులు ఆకతాయిల అవతారం ఎత్తుతున్నారని విమర్శలు వ్యక్తం అవతున్నాయి. గత ఏడాది ఓ విద్యార్థి తన స్నేహితురాలిని బాలుర హాస్టల్‌లో వసతి కల్పించిన విషయం తెలిసిందే. పూర్తి స్థాయిలో సెక్యూరిటీ గార్డుల కొరత కారణంగా పరిస్థితి అదుపుతప్పుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా వీసీ, రిజిస్ట్రార్‌లు చర్య తీసుకోవాలని కోరుతున్నారు.

విద్యార్థుల ఆందోళనలతో ఎట్టకేలకు దిగొచ్చిన వీసీ

తెలంగాణ వర్సిటీలోని హాస్టళ్లలో సమస్యలు తీర్చాలని డిమాండ్ చేస్తూ ఇటీవల విద్యార్థులు ఆందోళనలు చేయడంతో ఎట్టకేలకు వీసీ యాదగిరి రావు హాస్టళ్లను తనిఖీ చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తక్షణమే వైఫై సమస్య తీర్చాలని ఆయన అధికారులను ఆదేశించారు. హాస్టల్‌లో విద్యార్థులకు అన్నిరకాల సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అధికారులకు ఆదేశించారు.

వైభవంగా లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు

డిచ్‌పల్లి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని స్ఫటిక లింగేశ్వర స్వామి ఆలయంలో ఆర్య వైశ్యుల సంఘం ప్రతినిధులు ఏర్పాటు చేసిన లక్ష్మీనారాయణ స్వామి కల్యాణోత్సవ కార్యక్రమం సోమవారం వైభవోపేతంగా సాగింది. ఆలయ ప్రధాన అర్చకులు రాజేందర్ త్రిపాటి స్వామి వారి కల్యాణం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, మహిళలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఎలమాస అమావాస్య పండుగ



పెద్ద తడుగూరులో జొన్న చేలలో పూజలు నిర్వహించిన దృశ్యం

మద్నూర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మద్నూర్ మండలంలోనీ గ్రామీణ ప్రాంతాల్లో రైతులు భక్తి శ్రద్ధలతో ఎలమాస అమావాస్య పండగను జరుపుకున్నారు. ప్రతీ ఏడాది మకర సంక్రాంతికి పక్షం రోజుల ముందు గ్రామీణ ప్రాంతాలలో ఈ పండుగను అన్నదాతలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. పంట పొలాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని కొడిచిరా, సుల్తాన్‌పేట్, పెద్ద తడుగూర్, డోంగ్లి తదితర గ్రామాల్లో ఈ పండగను జరుపుకున్నారు. జొన్న చేలల్లో జొన్న కర్రలతో గుడిని ఏర్పాటు చేసి అందులో మట్టి బిందెకు పూజలు నిర్వహించారు. చెరుకు, జామ, రేగిపండ్లతో, పాటు శనగ, కంది, తదితర గింజలను సమర్పించి గుడికి కొంత దూరంలో మట్టి పాత్రలో పాలు పొంగించారు. తూర్పు దిశలో పాలు పొంగితే పంట సమృద్ధిగా పండుతుందని భావించి పాలు పొంగించారు. అనంతరం బంధుమిత్రులతో కలిసి వన భోజనాలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ పండుగను సంక్రాంతి పండుగతో సమానంగా చేయడం ఆనవాయితీగా వస్తుంది.

నాగిరెడ్డిపేట బస్టాండుకు మరమ్మతులు

- రూ.22.10 లక్షల మంజూరు
- టెండర్లు పిలిచిన టీజీఎస్ ఆర్టీసీ



శిథిలావస్థకు మారిన నాగిరెడ్డిపేట బస్టాండ్ ఇదే

నాగిరెడ్డిపేట, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ మరమ్మతు పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. మండల కేంద్రంలోని ఈ ఆర్టీసీ బస్టాండ్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ఈ బస్టాండ్ మరమ్మతుల కోసం రూ.22.10 లక్షలు మంజూరయ్యాయి. పనులు చేసేందుకు గాను ఇటీవల టీజీఎస్ ఆర్టీసీ టెండర్లను పిలిచింది. తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో తెలుగు గ్రామీణ క్రాంతి పథకం కింద 1992లో ఈ బస్టాండ్‌ను నిర్మించారు. బస్టాండ్ నిర్మాణమై సుమారు 32 సంవత్సరాలు అవుతున్నందున బస్టాండ్ పూర్తిగా శిథిలావస్థకు చేరింది. బస్టాండ్‌పై కప్పు పెచ్చులూడి పోతుండటంతో బస్టాండ్ లోనికి ప్రయాణికులు వెళ్లడం లేదు. బస్టాండ్‌లోకి వెళ్తే ఎక్కడ పైకప్పు పెచ్చులూడి తమ మీద పడతాయోనని ప్రయాణికులు జంకుతూ బస్టాండ్‌లోకి వెళ్లడం లేదు. ప్రమాద కరంగా ఉన్న ఈ బస్టాండ్‌లోనికి ఎవరు వెళ్లకుండా ఇటీవలే అడ్డంగా కంచెను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ప్రయాణికులు చెట్ల కిందనే కూర్చుంటూ బస్సుల కోసం నిరీక్షిస్తున్నారు. ఈ బస్టాండ్‌లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయి. ఈ బస్టాండ్ బాన్సువాడ డిపో పరిధిలో ఉంది. ఈ బస్టాండ్ గుండా నిత్యం బాన్సువాడ, బోధన్, కామారెడ్డి, మెదక్ డిపోలకు చెందిన బస్సులు వివిధ ప్రాంతాలకు తిరుగుతుంటాయి. వందలాది మంది ప్రయాణికులు ఈ బస్టాండ్ గుండా నిత్యం వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తుంటారు. కామారెడ్డి - మెదక్ జిల్లాల సరిహద్దులో ఉన్న ఈ నాగిరెడ్డిపేట బస్టాండ్ మర మ్మతుల గురించి గతంలో ప్రజా ప్రతినిధులు పట్టించుకోలేదు. నాగిరెడ్డిపేట బస్టాండ్ శిథిలావస్థలో ఉడడంతో, తాను ఎమ్మెల్యేగా గెలిస్తే మండల కేంద్రంలో నూతన బస్టాండ్‌ను మంజూరు చేయిస్తానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగిరెడ్డి పేట లో హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషితో బస్టాండ్ మరమ్మ తులకు నిధులు మంజూరయ్యాయి. త్వరగా బస్టాండ్ మరమ్మతు పనులు చేపట్టాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

ఎన్నాళ్లీ దుర్వాసన!?

- నిండిన తిమ్మారెడ్డి గ్రామ పంచాయతీ సెప్టిక్ ట్యాంకు
- బయటకు వస్తున్న మురుగు నీరు ● దుర్వాసనతో గ్రామస్థుల ఇబ్బందులు
- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి



తిమ్మారెడ్డి జీపీ సెప్టిక్ ట్యాంకు నిండి నీరు బయటకు వస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మారెడ్డి గ్రామంలోని గ్రామ పంచాయతీ వద్ద నిర్మించిన సెప్టిక్ ట్యాంక్ నిండి అందులో నుంచి బయటకు వస్తున్న మురుగు నీరు, దుర్వాసనను వదిలించే వారే లేరా అంటూ గ్రామస్థులు అధికారులపై ఆగ్రహిస్తున్నారు. అంతేకాకుండా సెప్టిక్ ట్యాంక్‌పై పైకప్పు కూడా లేకపోవడంతో ఇటీవల గ్రామానికి చెందిన ఓ రైతు లేగ దూడ సెప్టిక్ ట్యాంక్‌లో పడి మృతి చెందిందని గ్రామస్థులు తెలిపారు. అంతేకాకుండా సమీపంలోని ప్రభుత్వ పాఠశాల కూడా ఉందని అటు వైపు నిత్యం గ్రామ ప్రజలు, విద్యార్థులు రాకపోకలు జరుగుతాయని అటువైపు నుంచి వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సి వస్తుందని గ్రామ పంచాయతీ కార్యదర్శి దీనిపై ఏ మాత్రం దృష్టి పెట్టక పోవడంతో గ్రామస్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సెప్టిక్ ట్యాంక్ నుంచి లీకై బయటకు వస్తున్న మురుగు నీటి వల్ల దోమలు, క్రిములు, కీటకాలు వ్యాపించి ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని అటు వైపు ఉన్న నివాస కుటుంబాలు దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి సెప్టిక్ ట్యాంకు శుభ్ర పరచి ట్యాంక్‌పై కప్పు ఏర్పాటు చేసి మురుగు వాసన రాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అటవీ ప్రాంతాల్లో జోరుగా పేకాట

- శ్మశాన వాటికలు, బడా బాబుల ఫామ్ హౌస్‌లే పేకాటకు స్థావరాలు
- పోలీసులకు పేకాటరాయుళ్ల నజరానా?

నిజాంసాగర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని మండలాల్లో పేకాట జోరుగా కొనసాగుతోంది. ఈ పేకాట అటవీ ప్రాంతాల్లో, శ్మశాన వాటికల్లో బడా బాబుల ఫామ్ హౌస్, రైస్ మిల్లులలో కొనసాగుతున్న పోలీసులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జుక్కల్ నియోజకవర్గంలోని జుక్కల్, నిజాంసాగర్, పిట్లం, పెద్ద కొడంగల్, మండలాల్లో పేకాట మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతున్నా పోలీసులు పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఈ మండలాల్లో గత ఐదేళ్లగా పేకాట స్థావరాలను గుర్తించిన పోలీసులు పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నారు. పేకాట రాయుళ్లకు గొర్రెల, మేకల, పశువుల కాపరులు పేకాటరాయులకు సెంట్రీ చేస్తున్న పోలీసులు ఎలాంటి చర్యలు చేపట్ట లేక పోవడం పట్ల సర్వత్రా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. నిజాంసాగర్, పిట్లం, జుక్కల్, పెద్దకొడప్‌గల్ మండలాల్లో అధికార పార్టీకి చెందిన నాయకుల మద్దతుతో పేకాటరాయుళ్ల పోలీసులకు రాజకీయ అధికార పార్టీ నేతలకు నజరానా ఇస్తూ ఈ పేకాటను దర్జాగా నడుపుతున్నా పోలీసు యంత్రాంగం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పిట్లం మండల ప్రజా ప్రతినిధుల పేకాట స్థావరాలపై పోలీసులు దాడి చేసి వాహనాలు సెల్‌ఫోన్లు కొంత నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల నిజాంసాగర్ మండలం మల్లూరు గ్రామంలో శ్మశాన వాటికలో పేకాట ఆడుతున్న పేకాట రాయుళ్లపై పోలీసులు దాడి చేసి నగదుతో పాటు సెల్‌ఫోన్ కూడా స్వాధీనం చేసుకున్నారు. నియోజకవర్గంలోని జుక్కల్ మండలంలో పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేసిన విషయం విధితమే. కామారెడ్డి జిల్లాలో ఉమ్మడి మండలాలతో పాటు 22 మండలాల్లో పేకాట కొనసాగుతూనే ఉంది. పేకాట రాయుళ్ల అధికార పార్టీ నేతలు రహస్యంగా ఏర్పాటు చేసిన కాటేజీలను పేకాట దర్జాగా కొనసాగుతున్న ఎలాంటి చర్యలు చేపట్టక పోవడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు. పేకాటరాయుళ్లకు బడాబాబులే అండ ఉండడంతో పేకాట కొనసాగుతున్న అధికార యంత్రాంగం పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నా అధికార యంత్రాంగం పట్టిం పు లేనట్లుగా వివరిస్తూ ఉన్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జుక్కల్ నియోజకవర్గంలోని పేకా ట అంటే ఈ ప్రాంతంలో ఉన్న పేకాట రాయుళ్లకు ఎంతో ప్రియం. జుక్కల్ నియోజకవర్గం కర్ణాటక మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్నప్పటికీ కర్ణాటక మహారాష్ట్ర సరిహద్దుల్లో ఈ పేకాట కొనసాగుతున్న అధికార పార్టీ నాయకుల అండదండ ఉన్నా యని విమర్శలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ నేతలు అనధికార పార్టీ నేతలు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. గత తెలంగాణ ప్రభుత్వంలో హయాంలో పేకాట రాయుళ్లపై ముక్కుమ్మడిగా దాడులు చేసిన పోలీసులు ఇప్పటికీ గ్రామాల్లో అటవీ ప్రాంతాల్లో పేకాట జోరుగా కొనసాగుతూనే ఉంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం పేకాటను నివారించేందుకు చర్యలు చేప ట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



పేకాట ఆడే వారు పోలీసులకు చిక్కిన దృశ్యం



వెలగనూరులో పేకాట స్థావరాల్లో వదిలేసిన ప్లేయింగ్ కార్డ్సు

రెచ్చిపోతున్న దొంగలు

- గ్రామాల్లో రాత్రివేళల్లో కట్టర్‌లు, మారణాయుధాలతో సంచారం ● పలు ఇళ్లల్లో నగదు, బంగారం చోరీ
- గస్తీ తిరుగుతున్న యువకులు ● చాలా గ్రామాల్లో నిద్రపోయిన నిఘా నేత్రాలు



బస్వాపూర్‌లో సీసీ కెమెరాలో మరణాయుధాలతో సంచరిస్తున్న దొంగలు రికార్డయిన దృశ్యాలు



సిద్ధరామేశ్వరనగర్‌లో దొంగతనం జరిగిన దృశ్యం

భిక్కనూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): దొంగలు బాబోయ్ దొంగలు, ఇటీవల గ్రామాల్లో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఉదయం పూట రెక్కీ నిర్వహించి రాత్రి వేళల్లో తాళాలు వేసిన ఇళ్లను, దుకాణాలను, ఆలయాలను, వైన్స్‌లను టార్గెట్‌గా చేసుకుని దొంగలు పెదపెద్ద కట్టర్లు, మరణాయుధాలతో సంచరిస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నారు. కామారెడ్డి జిల్లావ్యాప్తంగా ఈ నెల రోజుల్లో ఏదోఒక్క చోట ముఖ్యంగా జాతీయ రహదారి ఆనుకుని ఉన్న గ్రామాల్లో దొంగలు రెచ్చిపోతున్నారు. పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్న, పెట్రోలింగ్‌ను ముమ్మరం చేస్తున్న ఎలాంటి భయం లేకుండా సాఫీగా వారు ఎంచుకున్న ఇళ్లను సాఫీగా కొల్లగొడుతూ నగదు, బంగారు, వెండిని అపహరించుకుపోతున్నారు. వరుస దొంగతనాలు చేస్తూ దొంగలు జిల్లా పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు.

మారణాయుధాలతో సంచారం

గ్రామాల్లోకి ముందుగానే వచ్చి రెక్కీ నిర్వహించి రాత్రివేళలో ఐదుగురి నుంచి 10మంది వరకు మరణాయుధాలు, తాళాలు, బీరువాలు కట్ చేయ్యడానికి పెద్ద పెద్ద కట్టర్‌లను వెంటపెట్టుకుని అచ్చం పోలీసులలాగానే తయారై మంకీ క్యాప్‌లు ధరించి దొంగతనాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా వారు దొంతనాలు చేసి సులువుగా అక్కడినుండి జారుకునేలా జాతీయరహదారిని ఆనుకుని ఉన్న గ్రామాలనే ఎంచుకుంటున్నారు. ఇటీవల జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న భిక్కనూరు మండలంలోని బస్వాపూర్, సిద్ధరామేశ్వర నగర్ గ్రామాల్లోకి దాదాపు ఆరుగురు పోలీసులలాగానే ఖాకీ బట్టలు, మంకీ క్యాప్‌లు ధరించి ప్రతీఒక్కరి చేతులో టార్చ్, కట్టర్, ఇనుప రాడ్‌లతో హిందీ భాష మాట్లాడుతూ సంచరించిన దృశ్యాలు ఆయా గ్రామాల్లోని పలువురు ఇళ్ల వద్ద ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి.

ఇప్పటికే పలు చోట్ల నగదు, బంగారం చోరీ

జిల్లావ్యాప్తంగా వరినాట్లు వేయ్యడానికి ఇతర రాష్ట్రాల కూలీలను రైతులు సంప్రదిస్తున్న నేపథ్యంలో ఈ వరి నాట్ల కోసం జిల్లా వ్యాప్తంగా ఇతర రాష్ట్రాల నుంచి చాలామందే జిల్లాకు ఇప్పటికే చేరుకున్నారు. వీరితో పాటుగా ఇంటి నిర్మాణ పనులకు సైతం ఇతర రాష్ట్రాలకు కూలీలే ఇటీవల ఎక్కువయ్యారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఇలాంటి వారిలో ఏవరైనా ఈ దొంగతనాలను చేస్తున్నారా లేక దొంగల ముఠాలే దిగాయా అన్న సందేహాలు వెలువెత్తుతున్నాయి. ఏదీఏమైనప్పటికీ జిల్లావ్యాప్తంగా దొంగలు వరుస దొంగతనాలు చేస్తూ అందినకాడికి నగదు, బంగారం, వెండిని దోచుకెళ్తున్నారు.

పలు గ్రామాల్లో రాత్రి గస్తీకాస్తున్న యువకులు

దొంగలు సంచరిస్తున్నారన్న వీడీయోలు, వార్తలు వస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇంటికి తాళం వేసి ఎక్కడికైనా వెళ్లాలన్నా వెళ్లలేకపోతున్నారు, ఒకవేళ తప్పనిసరై వెళ్లినా రాత్రి అయ్యే సరికి ఇంటికి చేరుకుంటున్నారు. రాత్రి సమయంలో ఇళ్ల నుంచి భయటకు రావాలంటే ప్రజలు జంకుతున్న పరిస్థితి ఉంది. దొంగల సంచారం నేపథ్యంలో జిల్లాలోని పలు గ్రామాల్లో యువకులు గస్తీదళాలను ఏర్పాటు చేసుకుని గస్తీ కాస్తున్నారు.

నిద్రపోయిన నిఘా నేత్రాలు

జిల్లావ్యాప్తంగా చాలా గ్రామాల్లో పోలీసుశాఖ, ఆయావీడీసీ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పని చేయడం లేదు. వాటి నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి. రూ.వేలు ఖర్చుచేసి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయ్యకపోవడంతో వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. పోలీసుశాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కల్పించుకుని నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాలను ఉపయోగంలోకి తీసుకురావడంతో పాటుగా కిరాణ దుకాణాలు, హోటళ్లు, ఇళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు.

కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్తత అవసరం

గ్రామాల్లో ఇటీవల కొత్తవ్యక్తులు పలు రకాల వస్తువులను విక్రయించాడానికి వస్తున్నారు. వీరిలో చాలామంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారే ఎక్కువ. అలాంటి వారితో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ఉదయం పూట వస్తువులను విక్రయించడాని వచ్చినట్లు వచ్చి రెక్కీ నిర్వహిస్తారని ఎవరైనా అనుమానంగా కనిపిస్తే తమకు సమాచారం అందివ్వాలని పోలీసులు కోరుతున్నారు.

టీయూ హాస్టళ్లను తనిఖీ చేసిన వీసీ యాదగిరి రావు



టీయూ వసతి గృహాలను సందర్శిస్తున్న వీసీ ప్రొ.యాదగిరిరావు

డిచ్‌పల్లి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వర్సిటీలోని ఓల్డ్, న్యూ బాలుర హస్టళ్లను సోమవారం సాయంత్రం వైస్ చాన్స్‌లర్ ప్రొ.టి. యాదగిరి రావు, రిజిస్ట్రార్ యాదగిరితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గదిని, స్టోర్ రూంలను పరిశీలించి పలు సూచనలు సిబ్బందికి చేశారు. హాస్టల్ మెస్ కమిటీ సభ్యులను హస్టల్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వై ఫై తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని వీసీ అధికారులకు సూచించారు. పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారం అందజేయాలని, ఆదేశించారు. పాక్షికంగా మిగిలిన కార్పెంటర్, ప్లంబర్, ఎలక్ట్రికల్ పనులు వీలైనంత తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల వినతి మేరకు హస్టల్ రెన్యూవల్ డిపాజిట్లను 3వేల నుంచి 2వేలకు తగ్గిస్తామని విద్యార్థులకు వీసీ హామీ ఇచ్చారు. ఈ తనిఖీల్లో ఇంజనీర్ వినోద్, చీఫ్ వార్డెన్ మహేందర్ రెడ్డి, కేర్ టేకర్, వార్డెన్‌లు పాల్గొన్నారు.

ప్రజావాణికి 78 ఫిర్యాదులు



కలెక్టరేట్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

కామారెడ్డిటౌన్,డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 78 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఇచ్చిన దరఖాస్తులపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.భూసమస్యలు, సదరం,వ్యక్తిగత సమస్యలు వంటి దరఖాస్తులు వచ్చాయని వివరించారు.కాగా కామారెడ్డిమున్సిపాలిటి పరిధిలోని అడ్లూర్‌కు చెందిన పలువురు తమకు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉన్న రుణమాఫీ కాలేదని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అం దించారు.అదేవిధంగా భిక్కనూర్ మండలం పెద్దమల్లారెడ్డిబాలుర పాఠశాలలో 2018 నుంచి పనిచేసిన లక్ష్మీనర్సవ్వ అనే మహిళ పాఠశాల లో స్వీ పర్‌గా పనిచేస్తుంది. తనకు వచ్చిన జీతం ఇవ్వాలని పాఠశాల హెచ్‌ఎం ను కోరడంతో తనను పనికి రావద్దని చెప్పి తీసివేసిందని ఆరో పించింది.అదేవిధంగా పలు బీడీ కంపెనీలను కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని కార్మికశాఖ అధికారులకు తెలిపిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. ఈ కార్యక్రమంలో అదన పు కలెక్టర్‌లు,ఆర్‌డీఓ, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బిచ్కుంద: ప్రజలు ప్రజావాణిలో అందించిన దరఖాస్తులపై ఆయా మండలాల తహసీల్దార్‌లు ప్రత్యేక శ్రద్ధ వహించి వాటి పరిష్కారానికి కృషిచేయాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. సోమవారం బిచ్కుంద ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించగా 58 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మండల స్థాయి అధికారులు పరిధిదాటి ఉన్న దరఖాస్తులను ఉన్నత అధికారులకు నివేదించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

జిన్నింగ్ మిల్లు యజమానిపై మాజీ ఎంపీటీసీ ఫిర్యాదు

మద్నూర్: మద్నూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకున్న విషయమై ఈనెల 16న జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా సదరు కబ్జా చేసుకున్న జిన్నింగ్ మిల్లు యజమానికి సంబంధించిన వ్యక్తులు తనను వెంబడిస్తూ, బెదిరిస్తున్నారని, బిచ్కుంద మండల కేంద్రంలో సోమ వారం ప్రజావాణిలో బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మాయికి మద్నూర్ మాజీ ఎంపీటీసీ రాములు ఫిర్యాదు చేశారు.మద్నూర్ లో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 584లో 3-11ఎకరాల భూమిని జిన్నింగ్ మిల్లు యజమాని కబ్జా చేసుకుని పత్తి పరిశ్రమ ఏర్పాటు చేసుకుని వాడు కుం టున్నారని, దీని విలువ సుమారు రూరూ. కోట్ల వరకు ఉంటుందని ఫిర్యా దులో పేర్కొన్నారు. ఈనెల 16న జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యా దు చేశానని, అధికా రులు స్పందించి కబ్జా చేసుకున్న యజమానిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

● ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

ఎల్లారెడి: పట్టణంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో, సోమ వారం జిల్లా కేంద్రం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా రెవెన్యూ అద నపు కలెక్టర్ ఆశ్విన్ సంగ్వాన్ ప్రజావాణిలో స్థానిక ఇంచార్జి తహశీల్దార్ చరణ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, మున్సిపల్ ఏఈ వినోద్, హెల్త్ సూపర్ వైజర్ రాజేశ్వరి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి తహశీల్దార్ చరణ్ సింగ్ మాట్లాడు తూ, మం డల పరిధిలోని ప్రజలకు ఏమైన రెవెన్యూ లేదా ఇతర శాఖలకు సంబం ధించిన తదితర సమస్యలు ఉంటే ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకోవా లని కోరారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సమస్య ఏ శాఖ పరిధిలోకి వస్తుందో, ఆ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్క రించే విధంగా కృషి చేయడం జరుగుతోందని తెలిపారు.

● గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగవంతం చేయాలి

రాజంపేట: రాజంపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించినట్లు తహసీల్దార్ అనిల్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రఘురాం, ఎంఈవో పూర్ణచంద్రరావు, ఏవో శృతి, మండల అధికారులు పాల్గొన్నారు.

హోరాహోరీగా సాగిన కుస్తీ పోటీలు



కుస్తీ పోటీలలో మల్లయోధుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంత్‌రావు

పెద్ద కొడప్‌గల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండలంలోని పెద్ద ఏడ్గి గ్రామంలో సోమవారం మల్లన్న జాతరను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కుస్తీ పోటీలు హోరాహోరీగా సాగాయి. ప్రతి సంవత్సరం డిసెంబరు నెలలో ఆనవాయితీ ప్రకారం గ్రామంలో మల్లన్న ఉత్సవాలు నిర్వహిస్తారు. ఉత్సవాల సందర్భంగా కుస్తీ పోటీలు ఏర్పాటు చేయగా తెలంగాణ నుండే కాకుండ మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలకు చెందిన మల్లయోధులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. జుక్కల్ నియోజకవర్గం త్రిభాషా సంగమంగా పేరుగాంచడంతో ఈ ప్రాంతంలో ఏ పోటీలు, ఉత్సవాలు జరిగిన మూడు రాష్ట్రాల ప్రజలు హాజరవుతారు. ఇదే విధంగా కుస్తీ పోటీలలో పాల్గొనడానికి మూడు రాష్ట్రాల నుండి భారీగా మల్లయోధులు తరలి రావడంతో పోటీలు రసవత్తరంగా సాగాయి. ముందుగా కొబ్బరికాయతో ప్రారంభమైన కుస్తీ పోటీలు చివరగా రూ.5100 రూపాయల ఆఖరు కుస్తీతో ముగిసాయి. ఆఖరి కుస్తీ లాతూర్ జిల్లాకు మల్లయోధునితో మద్నూర్ మండలం అంతాపూర్ గ్రామానికి చెందిన గంగరాం తలపడగా అంతాపూర్ గ్రామానికి చెందిన గంగారం విజయం సాధించి రూ.5100 గెలుచుకున్నారు. కుస్తీ పోటీలను తిలకించడాకి జుక్కల్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు భారీగా హాజరయ్యారు. ఈ పోటీలను తిలకించడానికి సాయంత్రం సమయంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తోట మాట్లాడుతు కుస్తీ పోటీలు అనేవి సాంప్రదాయమైన పోటీలని. క్రీడలు ఆడటం వలన ఆరోగ్యానికి దోహదపడుతాయని తెలిపారు. ఇక కుస్తీ పోటీలకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉన్న కారణంగా తమ ప్రభుత్వం కుస్తీ పోటీలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. దీంతో పాటుగానే వివిధ క్రీడలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. అంతేగాక తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా యంగ్ ఇండియా స్పోర్ట్ యూనివర్సిటీ, స్పోర్ట్ పాఠశాలను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలోని క్రీడాకారులను ప్రోత్సహించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అయిల్‌వార్ రమేష్, గంగునాయక్, రమేష్‌దేశాయి, సాయాగౌడ్, సుంకరిశ్రీనివాస్, ఉమాకాంత్, వెంకట్‌గౌడ్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

ముందుగా ఒకరు ఆత్మహత్య చేసుకొని ఉండొచ్చు?



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ సింధూశర్మ

- ఆ వ్యక్తిని కాపాడే ప్రయత్నంలోనే మిగితా ఇద్దరు మృతి చెంది ఉండొచ్చు..
- ప్రాథమిక విచారణలో గుర్తించాం..
- ఎస్సై వేధింపులపై శృతి, నిఖిల్ పిర్యాదు చేయలేదు
- విలేకరుల సమావేశంలో ఎస్పీ సింధూశర్మ

కామారెడ్డి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువులో ఎస్సై సాయికుమార్, మహిళా కానిస్టేబుల్ శృతి, సొసైటీ కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ ఏ కారణాలతో మృతి చెందారనే దానిపై ఇంకా స్పష్టత రాలేదని కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధూశర్మ తెలిపారు. కానీ సంఘటన స్థలం వద్ద ఆధారాలను బట్టి విచారణ చేపట్టగా.. ముగ్గురిలో ఎవరో ఒకరు ముందుగా చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చన్నారు. ఆ వ్యక్తిని కాపాడే ప్రయత్నంలోనే మిగితా ఇద్దరు మృతి చెంది ఉండొచ్చని ప్రాథమిక విచారణలో గుర్తించామని తెలిపారు. సంఘటన స్థలం వద్ద మృతుల చెప్పులు, సెల్‌ఫోన్లు వేరే వేరే చోట ఉన్నాయని, దాని ఆధారంగా ఎవరో ఒకరు ముందుగా చెరువులో దూకి ఉండవచ్చని తెలిపారు. వీరు దూకిన చోటతూము ఎక్కువగా ఉండడం 15 మీటర్ల వరకు లోతు ఉండడంతో నీరు మింగి ఊపిరాడక మృతిచెందారని ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మూకుమ్మడి ఆత్మహత్యల సంఘటనపై మాట్లాడారు. ఎస్సై సాయికుమార్, మహిళా కానిస్టేబుల్ శృతి, సొసైటీ కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్.. వీరు ముగ్గురిలో ఎవరు మొదట చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారనే దానిపై విచారణ కొనసాగుతోందన్నారు. వీరి మధ్య ఉంది ప్రేమ వ్యవహారమా!? లేకుంటే మరే ఇతర సంబంధాలు ఉన్నాయా!? అన్న కోణాలలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుల కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని.. వారి మధ్య వివాహేతర సంబంధాలు ఉన్నాయనే దానికి ఎలాంటి ఆధారాలు లేవని ఎస్పీ స్పష్టం చేశారు. అయితే కానిస్టేబుల్ శృతి, కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్‌ల ప్రేమ,పెళ్లి వ్యవహారంలో ఎస్సై సాయికుమార్ అడ్డుపడ్డాడని, వేధింపులకు గురి చేస్తున్నాడని.. వారిద్దరూ 15రోజుల క్రితమే జిల్లా ఎస్పీతో పాటు ఓ సీఐకి ఫిర్యాదు చేసినట్లు ప్రచారం సాగడంతో ఆ విషయంపై ఎస్పీ స్పష్టత ఇచ్చారు. శృతి, నిఖిల్‌లు ఎస్సైపై తనకు ఇంతవరకు ఫిర్యాదు చేయలేదని, డిపార్ట్‌మెంట్‌లో ఎవరికైనా ఫిర్యాదు చేస్తే ఆ విషయాన్ని పరిశీలిస్తామని తెలిపారు. అయితే మృతుల ముఖాలపై గాయాలు ఉండడంతో హత్య చేసి ఉండవచ్చని కుటుంబీకులు ఆరోపించడంతో.. పోస్టుమార్టం రిపోర్టులో మాత్రం ఎలాంటి గాయాలు లేవని తేలిందని ఎస్పీ తెలిపారు. అయితే ఈ ముగ్గురు ఏ కారణాలతో ఆత్మహత్య చేసుకున్నరనే దానిపై విచారణ వేగవంతం చేశామన్నారు. మృతులకు సంబంధించిన నాలుగు సెల్‌ఫోన్‌లే కీలకమని అన్నారు. వీరి కాల్ డేటా, వాట్సాప్ చాటింగ్ బయటకు వస్తే కేసు కొలిక్కి వచ్చే అవకాశం ఉందన్నారు. అయితే వీరు సెల్‌ఫోన్‌ల లాక్ ఓపెన్ కాకపోవడంతో.. వాటిని సైబర్, ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపామన్నారు. సైబర్ ఫోరెన్సిక్ నివేదిక వస్తే గానీ ఈ కేసు మిస్టరీ వీడుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కేసును సాధ్యమైనంత వరకు చే ధించేందుకు ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటున్నట్టు ఎస్పీ వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో కామారెడ్డి ఏఎస్పీ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

నేటి చిన్నారులే రేపటి ప్రజాప్రతినిధులు, అధికారులు

రామారెడ్డి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అంగన్‌వాడీ కేంద్రాల్లో చదివే నేటి చిన్నారులే రేపటి ప్రజా ప్రతినిధులు, అధికారులు అవుతారని బాల స్వాతియ కేంద్రం వైద్యాధికారిణి ఆయేషా పేర్కొన్నారు. రామారెడ్డి మండల కేంద్రంతో పాటు పోసానిపేట్, ఇసన్నపల్లి, గొల్లపల్లి తదితర గ్రామాల్లో సోమవారం చిన్నారులకు ఆరోగ్య పరిరక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అంగన్‌వాడీ కేంద్రాల్లో సమయపాలన పాటించి మనస్ఫూర్తితో చిన్నారులకు విద్యాబోధన చేసినప్పుడే లబ్ధి పొందుతారని అంగన్‌వాడీ టీచర్లకు వైద్యాధికారిణి సూచించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎన్‌ఎం రమ్య, అంగన్వాడి టీచర్లు జ్యోతి, అనసూయ, ఇందిరా, అంజమ్మ, సుజాత, ఆయాలు, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం ఆపాలని నోటీసులు

లింగంపేట, డిసెంబర్ 30 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఇంటి నిర్మాణం చేపడుతున్న రాజారాం సంజీవులుకు నోటీసులు జారి చేసినట్లు పంచాయితీ కార్యదర్శి శ్రావణ్‌కుమార్ సోమవారం తెలిపారు. సంజీవులు పంచాయితీ అనుమతులు తీసుకోకుండా గృహ నిర్మాణం చేపట్టడమే కాకుండా ఉన్న స్థలానికి మించి పక్కన ఉన్న పంచాయితీ స్థలాన్ని ఆక్రమించి నిర్మిస్తున్నాడని ఆయన తెలియజేశారు. ఆదనపు నిర్మాణాన్ని రెండు రోజుల్లో తొలగించకపోతే చట్ట రిత్య చర్యలు తీసుకుంటామని, విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేయడంతో పాటు అక్రమ నిర్మాణాన్ని తొలగిస్తామని ఆయన నోటీసులో పేర్కొన్నారు.

ఉత్తీర్ణత సాధించే విధంగా టీచర్లు కృషి చేయాలి



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మద్నూర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : జుక్కల్ నియోజకవర్గంలోని ఆయా పాఠశాలల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు అన్నారు. సోమవారం జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఆర్‌టీయు 2025 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ఈ ఏడాది వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని చదువులో వెనుకబడి ఉన్న జుక్కల్ నియోజకవర్గం మొదటి స్థానంలో నిలపాలని ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత మీపై ఉందని దానిని గమనించి వారిని అన్ని రంగాలలో ప్రావీణ్యతగా తయారు చేయాలని పేర్కొన్నారు. రాబోయే కాలంలో జుక్కల్ నియోజకవర్గం విద్యలో వెనుకబడి ఉందనే పేరు ఉండరాదని, జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మద్నూర్, డోంగ్లి, బిచ్కుంద, జుక్కల్. మండలాల అధ్యక్షులు శివరాం, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

దోమకొండ, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి):దోమకొండ మండల కేంద్రంలోని గుండ్ల చెరువు సమీపంలో ఉన్నటువంటి గురుకుల పాఠశాలకు వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరిలాల్ నాయక్ సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పాఠశాలకు వెళ్లే మట్టి రోడ్డు గుంతలుగా మారిందని తెలిపారు. వాహనదారులతో పాటు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ



పాఠకులతో మాట్లాడుతున్న చైర్మన్

బిచ్కుంద,డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): గ్రంథాలయంలోవిద్యార్థులకు,పాఠకులకు కావాల్సిన పుస్తకాలు,ఇతర సౌకర్యాలు ఏర్పాటుచేస్తు అబివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతానని గ్రంథాలయ జిల్లా చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని పరిశీలించి సౌకర్యాలపై ఆరాతీశారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలు ఏర్పాటుచేయాలని,ఇంటర్నెట్ వైపే కల్పించాలని గ్రంథాలయ చైర్మన్ అందుబాటులోకి తేవాలని కోరారు. గ్రంథాలయ చైర్మన్ సన్నిహితుడైన సిద్ధిరామేశ్వర మెడికల్ ఏజెన్సీ నిర్వహకుడు నాగేష్ గ్రంథాలయానికి ఇంటర్నెట్ వైఫై ఏర్పాటుకు ముందుకు రాగా విద్యార్థులకు కావాల్సిన పాఠ్యపుస్తకాలను స్థానికెంతవో అందుబాటులో ఉన్న వాటిని గ్రంథాలయంలో అందుబాటులోకి తెచ్చారు.ఈ కార్యక్రమంలో విటల్‌రెడ్డి,గంగాధర్, గ్రంథపాలకురాలు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగనోటిఫికేషన్ రద్దు

కామారెడ్డిటౌన్,డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి):కామారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో గత 3 నెలల క్రితం వేసిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ నోటిఫికేషన్‌ను రద్దుచేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శివప్రసాద్ సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. అడ్మినిస్ట్రేషన్ కారణాల వల్ల రద్దుచేయడం జరిగిందనితెలిపారు. కావున ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్నవారు అందుకుసంబంధించిన డీడీలు వెనక్కి తీసుకోవాల్సిందిగా కొరుతున్నామని తెలిపారు. అయితే పలువురు ఈ నోటిఫికేషన్‌పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టును ఆశ్రయించడంతో కోర్టు తగిన విధంగా స్పందించి వివరాలు తెలుపాలని సూ చించినట్లు సమాచారం.దీంతోకలెక్టర్‌దృష్టికి అధికారులు తీసుకెళ్లడంతోస మాలోచనలు చేసి నోటిఫికేషన్‌ను రద్దుచేయాలనినిర్ణయించినట్లు తెలుస్తోంది.

శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి

గాంధారి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కొత్త సంవత్సర వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని గాంధారి ఎస్సై ఆంజనేయులు తెలిపారు. డిసెంబర్ 31 న సాయంత్రం నుంచి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారిపై కేసు నమోదుచేసి బైండోవర్ చేస్తామని తెలిపారు.వేడుకలు నిర్వహించుకునే వారు ఇతరుల మనోభావాలను దెబ్బతినకుండా, ప్రమాదాలకు దూరంగా ఉంటూ నిర్వహించుకోవాలని తెలిపారు. వైన్స్, బార్స్, రెస్టారెంట్స్ ప్రభుత్వం అనుమతించిన సమయపాలనలో మాత్రమే నిర్వహించాలని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మాదక ద్రవ్యాలు సేవించే వారిపై ఎప్పటికప్పుడు డ్రగ్స్ టెస్టింగ్ కిట్ల ఆధ్వరా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

ఎల్లారెడ్డి:సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని మండల ఎస్‌ఐ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ మండల పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలో రంగారెడ్డి జిల్లాపై కామారెడ్డి జిల్లా ఫుట్‌బాల్ క్రీడాకారులు ముందంజ

రామారెడ్డి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సిఎం కప్ నేపథ్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి ఫుడ్ బాల్ పోటీల్లో రంగారెడ్డి జిల్లా ఫుడ్ బాల్ పాఠశాలల క్రీడాకారులపై కామారెడ్డి జిల్లా ఫుడ్ బాల్ క్రీడాకారులు తొలి దశలో ముందు దశలో విజయం సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు ఆనంద్, ఫిజికల్ డైరెక్టర్ నరేష్ రెడ్డి పేర్కొన్నారు. తొలి రోజు సోమవారం మొదటి వీధిలో ముందంజలో ఉన్నారని పిడి తెలిపారు. మరో రెండు విడతల్లో విజయం సాధిస్తారని ముందస్తుగా ఉదయం, సాయంత్రం వేళల్లో స్వయంగా ఫుడ్ బాల్ ఆటలు ఆడుతున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫుడ్ బాల్ క్రీడాకారులు ఇదే పాఠశాల విద్యార్థులు.

ఘనంగా అయ్యప్ప ఆరట్టు మహోత్సవం

నాగిరెడ్డిపేట,డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలో అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప ఆరట్టు మహోత్సవాన్ని అయ్య ప్ప భక్తులు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా అయ్యప్ప స్వామి విగ్ర హాన్ని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలాధారులు, అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

కామారెడ్డిటౌన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 55 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలపై చేస్తున్న పోరాటాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాహుల్, నితిన్,సమీర్,సాయిరాజు పాల్గొన్నారు.

జిల్లా ఏఎస్పీగా చైతన్యరెడ్డి నియామకం

కామారెడ్డిటౌన్,డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీసుశాఖ అడిషనల్ ఎస్పీగా బొక్క చైతన్యరెడ్డిని నియమిస్తు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీచేసింది. చైతన్యరెడ్డి 2022 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందినది. గతంలో నిజామాబాద్‌లో ట్రైని ఏఎస్పీగా పనిచేశారు.ప్రస్తుతం గ్రేహౌండ్స్ నుంచి కామారెడ్డి జిల్లా ఏఎస్పీగా బదిలీ అయ్యారు. ఈమె స్వస్థలం హన్మకొండ జిల్లా. చైతన్య తండ్రి సంజీవ్‌రెడ్డి గ్రూప్-1 ఆఫీసర్ కాగా ప్రస్తుతం మంచిర్యాల జిల్లాలో డీసీఓగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఏఎస్పీగా నరసింహరెడ్డి కొనసాగుతున్నారు. ఈయనతో పాటు మరో ఏఎస్పీని ప్రభుత్వం కేటాయించింది. జిల్లాకు రానున్న ఏఎస్పీ చైతన్యరెడ్డికి ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారో చూడాలి.

దాబాల్లో మద్యం విక్రయిస్తే చర్యలు

బిచ్కుంద,డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి):నూతనసంవత్సరం పురస్కరించుకుని దాబా,హోటల్‌లలో మద్యం విక్రయాలకు పాల్పడితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని బిచ్కుంద ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ అన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రొబిషన అండ్ ఎక్సైజ్ నాలుగు బృందాలుగా ప్రత్యేక టీములు ని ఘా పెట్టనున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా బహిరంగ ప్రదేశాలలో డిసెంబరు 31 న యువత మద్యం మత్తులో ఇష్టరితిన వ్యవహరిస్తే కేసులు నమోదుచేస్తామన్నారు. గంజాయి,డ్రగ్స్ మత్తుపదార్థాల జోలికి వెళ్లవద్దని తెలిపారు.

తాగిన మత్తులో ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దు

రామారెడ్డి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా ఎస్పీసింధూశర్మ ఆదేశాల మేరకు డిసెంబర్ 31వ తేదీన మంగళవారం, జనవరి బుధ వారం 1వ తేదీల్లో అక్రమంగా మద్యం తాగుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని రామారెడ్డి ఎస్సై నరేష్ పేర్కొన్నారు. కామారెడ్డి రూరల్ సర్కిల్ పరిధి రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో అయన విలేకరులతో మాట్లాడారు. డిసెంబర్ 31వ తేదీన జనవరి ఒకటో తేదీలో అక్రమంగా మద్యం తాగుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని, అనుమతి లేని ఫలితాల్లో, స్థలాల్లో నిషేధిక టాక్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించిన వారిపై, అమ్మిన వారి పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పద్ధతులను పాటించి జన వరి ఒకటో తేదీన ఆలయాల్లో, మసీదుల్లో, చర్చిల్లో దర్శించుకుని మొక్కులు మొక్కాలని కోరారు.

ఆర్‌కే విద్యా సంస్థల క్యాలెండర్ ఆవిష్కరణ

కామారెడ్డిటౌన్,డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): ఆర్‌కే, ఎస్ఆర్‌కే,వీఆర్‌కే విద్యా సంస్థల క్యాలెండర్‌ను సోమవారంతెలంగాణ యూనివర్సిటి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ యాదగిరి రావు ఆవిష్కరించారు. 2025 సంవత్సరంలో విద్యాసంస్థలు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాలల సీఈవో జైపాల్‌రెడ్డి, టీయూ రిజిస్టర్ యాదగిరి,డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ ఆడిట్ సెల్ చంద్రశేఖర్, అరుణ,ఆర్తి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ గ్రంథాలయ సందర్శన

మద్నూర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠకులతో మాట్లాడుతూ ఉద్యోగులకు అవసరమైన పోటీ పరీక్షల కోసం గ్రంథాలయంలో పుస్తకాలు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. గ్రంథాలయాలలో కావలసిన పుస్తకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయాలు నిరుద్యోగుల పాలిట కల్పతరువుగా మారుతున్నాయని గుర్తు చేశారు. మద్నూర్ గ్రంథాలయానికి సంబంధించిన పుస్తకాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్, అబ్బు, హన్మండ్లు, రాములు పాల్గొన్నారు.

2 న ఏకసభ్య కమిషన్ రాక

కామారెడ్డిటౌన్,డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలోని ఏక సభ్యకమిషన్ వచ్చేనెల 2న రానున్నట్లు కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ కలెక్టర్ కార్యాలయం నందు ఉపవర్గీకరణ, వివరణాత్మక అధ్యయనం కోసం జిల్లాకు వచ్చుచున్నందున కామారెడ్డి జిల్లాలో గల ఎస్సీ కులానికి చెందిన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో గల ప్రజాప్రతినిధులు, గెజిటెడ్/నాన్‌గెజిటెడ్/ఉపాధ్యాయులు/వైద్యులు/షెడ్యూల్డ్ కులాల సంఘనాయకులు/ ఇతర ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై తమతమ వినతులు ఇవ్వాలని కోరుతున్నామని తెలిపారు.

శాంతియుత వాతావరణంలో న్యూ ఇయర్‌వేడుకలు జరుపుకోవాలి

మాచారెడ్డి,డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి):శాంతియుత వాతావరణంలో న్యూయర్‌వేడుకలు జరుపుకోవాలని మాచారెడ్డి ఎస్‌ఐ అనిల్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైన డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్సులు ఏర్పాటుచేసిన మద్యం మత్తులో వాహనాలు నడిపిన,వాహనాలను ఇష్టానుసారంగా నడిపిన,మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన,నిషేధిత డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించిన,వినియోగించిన,బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవించిన, మైనర్లు వాహనాలు నడిపిన కేసులు నమోదుచేస్తామని తెలిపారు.

అనుమతి లేని ప్రదేశాల్లో మద్యం తాగితే చట్టపరమైన చర్యలు


-ఎక్సైజ్ సీఐ మధుసూదన్‌రావు

దోమకొండ, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకల్లో యువత డ్రగ్స్, గంజాయి జోలికి వెళ్లకూడదని దోమకొండ ఎక్సైజ్ సీఐ మధుసూదన్‌రావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనుమతిలేని ప్రదేశాల్లో మద్యం తాగిన, హోటళ్లలో, దాబాల్లో, పబ్లిక్ ప్లేస్‌లో తాగిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫంక్షన్‌హాల్‌లో అయితే ఖచ్చితంగా ప్రొబేషన్స్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అనుమతి తీసుకోవాలని వివరించారు. ఇతర రాష్ట్రాల మద్యంను కూడా తీసుకొనిరావద్దని వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా వివరించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎక్సైజ్ కామారెడ్డి జిల్లా నుంచి 4 ప్రత్యేక టీంలు ఏర్పాటు చేస్తామన్నారు. కేసులో పట్టుబడితే తగిన చర్యలు తీసుకోనబడతాయని ఆయన తెలిపారు.

సిద్ధరామేశ్వర ఆలయానికి భక్తుల తాకిడి

భిక్కనూరు, డిసెంబరు 30: భిక్కనూరు మండలకేంద్రంలోని దక్షిణకాశీగా బాసిల్లుతున్న సిద్ధరామేశ్వర ఆలయానికి సోమవారం పెద్దఎత్తున భక్తుల తాకిడి నెలకొంది. ఉదయం నుండే భక్తులు చేరుకుని మూలబావి వద్ద స్నానమాచరించి స్వామివారిని క్యూలైన్లలో నిలబడి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ మేరకు స్వామివారిని తీరొక్కపూలతో అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు మాట్లాడుతూ పవిత్రమైన సోమవతి అమావాస్య కావడంతో భక్తులు ఆలయానికి పెద్దఎత్తున రావడం జరుగుతుందన్నారు. కాగా మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలోని అన్నప్రసాద భవనంలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

సినిమా గైడ్ కామారెడ్డి




కామారెడ్డి


శాంతి	- రోటి కప్‌డా రోమాన్స్
దర్శన్	- యూఐ
ప్రియా 70	- పుష్ప-2
ప్రియా 35	- మ్యాక్స్

బాన్సువాడ

మహేశ్వరి	- పుష్ప-2
వెంకటేశ్వర	- మ్యాక్స్

చికెన్ ధరలు





రకం		లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	160
వెన్‌కాబ్ (కిలో)	:	130	160	190